తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శనివారం
8 ఫిబ్రవరి 2025
సంపుటి : 229
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## మహారాష్ట్రలో 39 లక్షల ఓట్లు ఎక్కడివి?

- భారీ సంఖ్యలో ఓటర్ల నమోదు వెనుక కుట్ర
- అన్ని రాష్ట్రాల్లో ఇదే వ్యూహాన్ని బీజేపీ అమలు చేస్తోం
- ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ
మహారాష్ట్ర ఎన్నికల్లో కేవలం ఐదు నెలల్లోనే 39 లక్షల ఓట్లు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికలప్పుడు లేని ఆ ఓట్లు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలప్పుడు జాబితాల్లోకి -మిగతా 3 లో



# క్యాబినెట్ విస్తరణ లేనట్టే.!

అధిష్టానానిదే నిర్ణయం

- నాకు, రాహుల్‌గాంధీకి మధ్య గ్యాప్ లేదు
- ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి
- టీ కాంగ్రెస్ నేతలతో కేసీ వేణుగోపాల్ చర్చలు

హైదరాబాద్‌తరంగాలు
తెలంగాణ క్యాబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లేనని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మంత్రి వర్గంలో ఎవరెవరుండాలో అధిష్టానానిదే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన శుక్రవారం అక్కడి మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో పలు అంశాలపై మాట్లాడారు. మంత్రివర్గ విస్తరణ కోసం తాను -మిగతా 3 లో



## రెపోరేటును తగ్గించిన ఆర్బీఐ

- ఎట్టకేలకు పావు శాతం వడ్డీ కోత
- ఐదేండ్లలో తొలిసారి ముగిసిన ఎంపీసీ భేటీ
- 6.4 శాతం వృద్ధి అంచనా
- నూతన గవర్నర్ సంజరు మల్హోత్రా వెల్లడి

ముంబయి
అధిక వడ్డీ రేట్లతో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న రుణగ్రహీతలకు ఆర్బీఐ స్వల్ప ఊరట కల్పించింది. ఐదేండ్లలో తొలిసారి కీలక వడ్డీ రేటును పావు శాతం తగ్గించింది. మూడు రోజుల పాటు సాగిన ఆర్బీఐ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) శుక్రవారం -మిగతా 3 లో



## ఎలక్ట్రిక్ బస్సులపై దుష్ప్రచారం నమ్మొద్దు

- డిపోల ప్రయివేటీకరణ అబద్ధం
- ఒక్క ఉద్యోగిని కూడా తొలగించం
- జీసీసీ పద్ధతిలోనే సంస్థలోకి ఎలక్ట్రిక్ బస్సులు
- టీజీఎస్‌ఆర్టీసీ ఎమ్‌డీ వీసీ సజ్జనార్ స్పష్టీకరణ

హైదరాబాద్
సంస్థలో కొత్తగా ప్రవేశపెడుతున్న పర్యావరణహితమైన ఎలక్ట్రిక్ బస్సుల విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగానే డిపోల ప్రైవేటీకరణ అంటూ దుష్ప్రచారం చేస్తున్నారని టీజీఎస్‌ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ అన్నారు. ఈ ప్రచారాన్ని అస్సలు నమ్మొద్దనీ, ఎలక్ట్రిక్ బస్సులతో ఒక్క ఉద్యోగిని కూడా తొలగించే పరిస్థితే ఉండదని తేల్చిచెప్పారు. -మిగతా 3 లో



## మోడీ అమెరికా పర్యటన షెడ్యూల్ ఖరారు

- ఫిబ్రవరి 12-13 తేదీలలో ప్రధాని అమెరికాలో పర్యటణ

న్యూఢిల్లీ
ప్రధాని మోడీ అమెరికా పర్యటనకు షెడ్యూల్ ఖరారైంది. ఫిబ్రవరి 12-13 తేదీలలో ప్రధాని అమెరికాలో పర్యటించనున్నట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ శుక్రవారం ప్రకటించింది. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఫిబ్రవరి 12న ప్రధాని -మిగతా 3 లో

# మళ్లీ కన్నీరు పెడుతున్న తెలంగాణ పల్లె

కాంగ్రెస్ ప్రజాపాలన ప్రజలను వేధించే పాలన

- ఢిల్లీ బాసులు, గల్లీ దోస్తుల ఆకలి తీర్చడం కాదు
- పేద విద్యార్థుల మధ్యాహ్న భోజనంపై దృష్టి పెట్టాలి
- అమెరికాలో కేఐబీసీ సదస్సుకు కేటీఆర్‌కు ఆహ్వానం
- కలుషితాహారం పెడితే అరెస్టు చేస్తామన్న
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,తరంగాలు
రాష్ట్రంలో కాంగ్రెస్ కొనసాగిస్తున్నది ప్రజాపాలన కాదని, ప్రజలను వేధించే పాలన అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇలాకాలోనే బడిపిల్లలు అన్నం దొరక్క పస్తులుండాల్సి వస్తోందన్నారు. సీఎం సొంత నియోజకవర్గంలోనే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టే పరిస్థితి లేకుండా పోయిందంటూ 'ఎక్స్' వేదికగా విమర్శించారు. "పేదల గూళ్ల పైకి బుల్డోజర్లు పంపడంపై ఉన్న ప్రేమ.. బడిపిల్లలకు బుక్కెడు బువ్వ పెట్టడంలో లేదా? అదానీకి రాష్ట్రంలోని -మిగతా 3 లో



## అమెరికా ఆంక్షలకు ఐసీసీ ఖండన

- బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ
- ఐసీసీ ఉద్యోగుల ఆస్తులను స్తంభింపజేస్తు ట్రంప్ ఉత్తర్వులు

వాషింగ్టన్
అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన ఆంక్షలకు వ్యతిరేకంగా నిలబడాల్సిందిగా అంతర్జాతీయ నేర న్యాయస్థానం (ఐసీసీ) తన సభ్య దేశాలకు పిలుపిచ్చింది. -మిగతా 3 లో

# తూతూ మంత్రంగా కులగణన

- ముస్లిం బీసీ, హిందూ బీసీ ఏంటి?
- 50% ఇళ్లలో సర్వేనే చేయలేదు
- కేంద్ర మంత్రి : కిషన్‌రెడ్డి

ఢిల్లీ, తరంగాలు
కులగణన విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీరు విచారకరమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని దాదాపు 50 శాతం ఇళ్లలో కులగణన చేయలేదని, తూతూ మంత్రంగా సర్వే నిర్వహించారని ఆరోపించారు. ముస్లిం బీసీ, హిందూ బీసీ అని ఏ చట్టంలో ఉందని ప్రశ్నించారు. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమన్నారు. శుక్రవారం నేషనల్ మీడియా సెంటర్‌లో కిషన్‌రెడ్డి -మిగతా 3 లో





## జమ్ముకశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్..

- ఏడుగురు చొరబాటుదారులు మృతి

పూంచ్
జమ్ముకశ్మీర్‌లోని సరిహద్దు(ఎల్‌వోసీ) వద్ద ఇటీవల భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. పూంచ్ జిల్లాలోని క్రిష్ణఘాటి సెక్టార్‌లో జరిగిన ఈ ఎన్ కౌంటర్ లో ఏడుగురు చొరబాటుదారులు హతమయ్యారు. మృతి చెందిన వారిలో -మిగతా 3 లో

# బంగ్లాదేశ్‌లో హింసాకాండ

- అవామీ లీగ్ నేతల ఇండ్లపై దాడులు, దోపిడీలు, గృహ దహనాలు



ఢాకాతరంగాలు

దేశవ్యాప్తంగా అవామీ లీగ్ నేతల ఇండ్లపై ఆందోళనకారులు దాడులు చేసి ధ్వంసం చేయడం, ఇండ్లను తగలబెట్టడం వంటి హిం సాత్మక చర్యలకు పాల్పడ్డారు. దేశ వ్యవ స్థాపకుడు షేక్ ముజబుర్ రహమాన్ కుడ్య చిత్రాలను నాశనం చేశారు. దాదాపు 24 జిల్లాల్లో ఇటువంటి హింసా యుత ఘటనలు చోటు చేసుకున్నాయి. మాజీ ప్రధాని షేక్ హసీనా ఆన్‌లైన్‌లో ప్రసంగించిన తర్వాత ఈ అశాంతి పెచ్చరిల్లింది. ఢాకాలో అవామీ లీగ్ నేత షేక్ సలీమ్ ఇంటికి శుక్రవారం నిప్పంటించారు. షేక్ ముజబుర్ రహమాన్ నివాసానికి నిప్పంటించిన తర్వాత ఆందోళనకారులు అవామీ లీగ్ ప్రధాన కార్యదర్శి, మాజీ రోడ్డు రవాణా మంత్రి ఇళ్ళపై దాడులు చేసి, దోచుకుని, దగ్ధం చేశారు. రాజ్‌షాహిలో ఆందోళనకారుల బృందం మాజీ మంత్రికి చెందిన మూడం తస్తుల ఇంటిని తగలబెట్టింది. వందమందికి పైగా ఆందోళనకారులు మోటార బైక్‌లపై వచ్చి ఈ ఘాతుకానికి పాల్పడ్డారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దేశవ్యాప్తంగా పలు జిల్లాల్లో, ప్రాంతాల్లో ఆందోళనకారులు రెచ్చిపోయి, హింసకు పాల్పడ్డారు. బుల్డోజర్లను తీసుకువచ్చి మరీ ఇండ్లను కూల్చివేశారు. గేట్లను విరిచి, ఇండ్లల్లోకి చొరబడి, వస్తువులను చెల్లాచెదురుచేసి, చేతికి అందిన వాటిని దోచుకుని, చివరగా వెళ్ళేటపుడు ఇండ్లకు నిప్పంటించడం వంటి ఘాతుకాలకు పాల్పడ్డారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

# రాహుల్ గాంధీ ఆరోపణలపై స్పందించిన కేంద్ర ఈసీ




ఢిల్లీతరంగాలు

: రాహుల్ గాంధీ సహా పలు రాజకీయ పార్టీలు లేవనెత్తిన ప్రశ్నలను, చేసిన సూచనలను తాము గౌరవిస్తున్నామని, వాటిపై త్వరలో లిఖితపూర్వకంగా స్పందిస్తామని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో అవకతవకలు చోటు చేసుకున్నాయంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఈసీ ఈ విధంగా స్పందించింది. మహారాష్ట్ర ఓటర్లకు సంబంధించిన పూర్తి వాస్తవాలను, విధానపరమైన అంశాలతో కూడిన సమాధానాన్ని కమిషన్ అందజేస్తుందని తెలిపింది. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ప్రతిపక్షాలకు చెందిన పార్టీలు ఒక బృందంగా ఏర్పడి ఓటర్ల సంఖ్యపై అధ్యయనం చేస్తున్నాయని ఆయన అన్నారు. అట్టడుగు వర్గాలకు చెందిన ఎందరో ప్రజల ఓట్లను ఓటర్ల జాబితా నుండి తొలగించారని, కొన్ని ప్రాంతాల్లో పోలింగ్ బూత్‌లు ఉన్నప్పటికీ అక్కడి ఓటర్లను మరో కేంద్రానికి మార్చారని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాలను తమకు ఇవ్వాలని ఈసీని కోరామని ఆయన తెలిపారు. దీని ద్వారా కొత్తగా చేరిన ఓటర్లు ఎవరనేది కచ్చితంగా తెలుస్తుందని ఆయన అన్నారు. ఎంతమంది ఓటర్లను తొలగించారో, ఎంతమందిని ఒక బూత్ నుంచి మరో బూత్‌కు బదిలీ చేశారో కూడా తెలుస్తుందన్నారు. అయితే, దీనికి సంబంధించి ఈసీ నుంచి ఎలాంటి స్పందన రాలేదని ఆయన ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగలేదని, అందుకే ఓటర్ల జాబితాను తమకు ఇచ్చేందుకు ఈసీ ఆసక్తి చూపడం లేదని ఆయన విమర్శించారు.

# అమెరికాలో ఆత్మహత్య చేసుకున్న తెలుగు విద్యార్థి

హైదరాబాద్‌తరంగాలు



అమెరికాలో తెలుగు విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. తుమ్మేటి సాయికుమార్ రెడ్డి అనే విద్యార్థి న్యూయార్క్ లో బలవన్మరణానికి పాల్పడ్డాడు. సాయి ఆత్మహత్యతో అతని మిత్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ విషయం వారి తల్లిదండ్రులకు తెలియదు. సాయి ఫోన్ లాక్ చేసి ఉండటంతో%ౌ% కుటుంబ సభ్యులకు ఎలా తెలియజేయాలో తెలియక మీడియాకు సమాచారం అందించారు. సాయికుమార్ రెడ్డి ఓ వైపు చదువుకుంటూనే మరోవైపు పార్ట్ టైమ్ జాబ్ చేస్తున్నాడు. అతడి ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమెరికాలో చదువుకుంటున్న విదేశీ విద్యార్థులకు కష్టాలు మొదలయ్యాయి. పార్ట్ టైమ్ జాబ్ చేసే వారి పరిస్థితి దయనీయంగా మారింది. పార్ట్ టైమ్ జాబ్స్ లేకపోవడం%ౌ% ఎడ్యుకేషన్ లోన్ చెల్లించాల్సి రావడంతో తెలుగు విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారు. ఒత్తిడికి తట్టుకోలేక అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు.

# అక్రమ కట్టడాలను కూల్చాల్సిందే

**- అనుమతుల్లేకుండా నిర్మిస్తుంటే జీహెచ్ఎంసీ అధికారులేం చేస్తున్నారు..హైకోర్టు**



హైదరాబాద్‌తరంగాలు

హైదరాబాద్.రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలి సర్వే నంబర్ 51, 52, 53లోని 42 ఎకరాల్లో అనుమతులు ల్లేకుండా నిర్మాణాలు చేస్తుంటే జీహెచ్ఎంసీ అధికారులు ఏం చేస్తున్నారని హైకోర్టు ప్రశ్నించింది. అక్రమ నిర్మాణాలపై గతంలో తామిచ్చిన ఉత్తర్వులకు అనుగుణంగా కూల్చివేత చర్యలు తీసుకోవాలంది నుంచి ఎలాంటి అనుమతి పొందకుండా చేపట్టిన నిర్మాణాల వివరాలపై నివేదిక అందజేయాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌ను ఆదేశించింది. ధనవంతుల విషయంలో చూసీచూడనట్లుగా, పేదలు,మధ్యతరగతి ప్రజల విషయంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటే కుదరదని, చట్టం అందరి విషయంలోనూ ఒకే విధంగా అమలు చేయకపోతే తాము చూస్తూ కూర్చోబోమని హెచ్చరించింది. గచ్చిబౌలి సర్వే నంబర్ 51, 52, 53తోపాటు అనుబంధ నంబర్లలోని 42.24 ఎకరాల్లో అక్రమ నిర్మాణాలు తొలగించాలన్న గత హైకోర్టు ఉత్తర్వులు అమలు కాలేదంటూ యాదయ్య వేసిన కోర్టుధిక్కార పిటిషన్‌ను జస్టిస్ భాస్కర్‌రెడ్డి విచారించారు. విచారణకు ఆన్‌లైన్ ద్వారా హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవెలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ హాజరయ్యారు. అక్రమ నిర్మాణాల కూల్చివేత చర్యలు తీసుకోవాల్సింది తాము కాదని ఆయన చెప్పడంతో తదుపరి విచారణకు హాజరుకానవసరం లేదని హైకోర్టు చెప్పింది. జీహెచ్ఎంసీ తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడింది. అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కూడా ప్రశ్నించింది. విచారణ మార్చి 7కు వాయిదా వేసింది.

## ట్యాపింగ్ కేసులో శ్రవణ్‌కు ముందస్తు బెయిల్ ఇవ్వొద్దు

తెలంగాణ హైకోర్టు జడ్జీల ఫోన్లను కూడా నిందితులు ట్యాపింగ్ చేసే ప్రయత్నాలు చేశారని, నిందితుల కంప్యూటర్స్‌లో జడ్జీల ప్రొఫైల్స్ ఉన్నాయని, దర్యాప్తులో కీలక విషయాలు రాబట్టాల్సివున్నందున నిందితుడు శ్రవణ్‌కుమార్‌కు ముందస్తు బెయిల్ ఇవ్వొద్దని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్‌రావు హైకోర్టులో వాదనలు వినిపించారు. పరారీలో ఉన్న నిందితుడు శ్రవణ్‌కుమార్‌కు బెయిల్ ఇవ్వవద్దన్నారు. నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న కంప్యూటర్లలోని డేటాను ఎఫ్ఎస్ఎల్ పరీక్షిస్తే 19 మంది న్యాయమూర్తుల ప్రొఫైల్స్ ఉన్నాయని తేలిందన్నారు. ముందస్తు బెయిల్ ఇస్తే దర్యాప్తునకు సహకరిస్తామని శ్రవణ్‌కుమార్ లాయర్ చెప్పారు. అమెరికాలో ఉన్నప్పటికీ పిటిషనర్ పలు వివరాలు పోలీసులకు పంపారన్నారు. వాదనలు పూర్తి కావడంతో న్యాయమూర్తి తీర్పు రిజర్వు చేశారు.

ఐటీడీఏ ముగ్గురు అధికారులకు కోర్టుధిక్కార నోటీసులు

ములుగు జిల్లా ఏటూరునాగరాంలోని ఐటీడీఏ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు డి. వీరభద్రం సహా ముగ్గురికి హైకోర్టు కోర్టుధిక్కార నోటీసులు ఇచ్చింది. ఒక ఉద్యోగి మరణించడంతో అతనికి చెల్లించాల్సిన బెనిఫిట్స్ విషయంలో చర్యలు తీసుకోవాలన్న గత ఉత్తర్వులను అమలు చేయలేదంటూ బి జయలక్ష్మి దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌ను జస్టిస్ టి. మాధవీదేవి విచారించారు. చారణను ఈనెల 21కి వాయిదా వేశారు.

## అన్యాయంగా కేసు పెట్టారు

నాలాలపై అక్రమ నిర్మాణాలను తొలగించాలని, డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని బీజేపీ చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొంటే పోలీసులు అన్యాయంగా తమపై కేసు పెట్టారంటూ గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే టి. రాజాసింగ్ మరో 20 మంది హైకోర్టులో వ్యాజ్యాన్ని దాఖలు చేశారు, జీహెచ్ ఎంసీ కార్యాలయం ఎదుట 2021 జూన్‌లో ధర్నా నిర్వహించినప్పుడు సైఫా బాద్ పోలీసులు కోవిడ్ రూల్స్ ఉల్లంఘించారని కేసు పెట్టారని, దీనిని కొట్టే యాలని పిటిషన్ వేశారు. జస్టిస్ కె లక్ష్మణ్ విచారణ చేపట్టి సైఫాబాద్ ఆనాటి ఎస్ఐకి నోటీసులు ఇచ్చారు. విచారణను ఈ నెల 21కి వాయిదా వేశారు.

# ప్రధాని మోడీని కలిసిన అక్కినేని కుటుంబం



హైదరాబాద్:తరంగాలు

అక్కినేని కుటుంబం ఈరోజు ప్రధాని నరేంద్ర మోడీని కలిసింది. ప్రధానిని కలవడానికి నాగార్జున, అమల, కొత్త జంట నాగచైతన్య, శోభిత ధూళిపాళ్ల పార్లమెంట్‌కు వెళ్లారు. ఈ భేటీలో వారు అక్కినేని బయోగ్రఫీపై వస్తున్న పుస్తకం గురించి చర్చించినట్లు సమాచారం. అటు, అక్కినేని కుటుంబం పార్లమెంట్ కు కూడా వెళ్లింది. వారు పార్లమెంటులో దిగిన ఫొటోలు బయటకు రావడంతో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా అవుతున్నాయి. ఇక ప్రధాని మోడీ తన మన్‌కీ బాత్ కార్యక్రమంలో ఇటీవల దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావు గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. భారతీయ సినిమాకు ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా ప్రధాని కొనియాడారు. దాంతో అక్కినేని ఫ్యామిలీ సోషల్ మీడియా వేదికగా మోడీకి ధన్యవాదాలు తెలుపుతూ పోస్టులు పెట్టిన సంగతి తెలిసిందే.

# షోకాజ్ నోటీసులపై స్పందించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



హైదరాబాద్‌తరంగాలు

తనకింకా షోకాజ్ నోటీసులు రాలేదని కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తెలిపారు. వచ్చినా భయపడేది లేదని తేల్చిచెప్పారు. తీన్మార్ మల్లన్న ఎవరి ముందూ మోకరిల్లడంటూ వ్యాఖ్యానించారు. 'కాంగ్రెస్ తీరు బీసీలందరికీ షోకాజ్ ఇచ్చినట్లుగా ఉంది. దేనికీ నోటీసులు? వాటిని కులగణనలో భాగమైన నాయకులకివ్వాలి. అధిష్ఠానం ఆదేశాల్ని పాటించడంలో ఈ ప్రభుత్వం విఫలమైంది. కులగణన అనేది పూర్తిగా జానారెడ్డి నివేదిక' అని ఆరోపించారు.

# యూఎస్ ఎయిడ్ ఉద్యోగులపై వేటు..!

**- 9,700 మంది తొలగింపునకు ట్రంప్ చర్యలు**

వాషింగ్టన్:తరంగాలు

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు కలకలంరేపుతున్నాయి. ఇప్పటికే ఇతర దేశాలపై టారిఫ్‌లు, ఆంక్షలతో విరుచుకుపడుతున్న ఆయన స్వదేశంలోనూ కొన్ని సంస్థల్లో సమూల ప్రక్షాళన చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ప్రపంచంలో అతిపెద్ద సహాయ సంస్థ అయిన 'అమెరికా అంతర్జాతీయ అభివద్ధి సంస్థ' (యూఎస్ఎయిడ్)లో ఏకంగా 9,700లకు పైగా ఉద్యోగాలు తొలగించేందుకు ట్రంప్ యంత్రాంగం ప్రణాళికలు చేస్తోంది. ఈ సంస్థకు ప్రపంచవ్యాప్తంగా 10వేల మందికి పైగా ఉద్యోగులున్నారు. ఈ సంఖ్యను 300 దిగువకు తీసుకురావాలని చూస్తున్నారు. కేవలం 294 మంది




మాత్రమే ఏజెన్సీలో పనిచేసేలా ట్రంప్ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. వీరిలో 12 మంది ఆఫ్రికా బ్యూరో, ఎనిమిది మంది ఆసియా బ్యూరోలో ఉండనున్నారట..! మిగతా 9700 మందికి త్వరలోనే ఉద్వాసన పలకనున్నట్టు సంబంధిత అధికారులు వెల్లడించారు. అయితే, దీనిపై అమెరికా విదేశాంగ శాఖ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ సహాయ సంస్థను తీవ్రవాద ఉన్మాదులు నడుపుతున్నారని, వాళ్లందరినీ వెళ్లగొట్టేస్తానని ట్రంప్ ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. అటు డోజ్ విభాగ సారథి, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కూడా దీనిపై మాట్లాడుతూ.. యూఎస్ఎయిడ్ నేరగాళ్ల సంస్థ అని ఆరోపించారు. ఈ క్రమంలోనే ఇటీవల ఈ సంస్థలో వందలాది మంది ఉద్యోగులను సెలవుపై పంపించారు. దాదాపు 120 దేశాలకు మానవతా ద ృక్పథంతో సహాయం చేయడానికీ, ఆ దేశాల అభివ ద్ధికీ, భద్రతకూ నిధులు సమకూర్చడానికి యూఎస్ఎయిడ్‌ను నెలకొల్పారు. ఈ సంస్థ వందల కోట్ల డాలర్లను సహాయంగా అందిస్తోంది.

# క్యాబినెట్ విస్తరణ లేనట్టే !

(మొదటి తరువాయి)

ఎవరి పేర్లు ప్రతిపాదించడం లేదని తెలిపారు. ప్రభుత్వం, పార్టీ నిర్ణయాలు అధిష్టానం దష్టిలో ఉంటాయని, వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోవడమంటూ ఉండదని స్పష్టం చేశారు. పీసీసీ కార్యవర్గం కూర్పు ఓ కొలిక్కి వచ్చిందనీ, ఒకటి, రెండు రోజుల్లో అధికారికంగా పీసీసీ కార్యవర్గాన్ని ప్రకటిస్తామని అన్నారు. ప్రతిపక్ష నేతల కేసుల విషయంలో చట్ట ప్రకారం ముందుకు వెళతామని తెలిపారు. రాష్ట్రంలో అన్ని సమస్యలకు తనకు ఉన్న అవకాశం మేరకు శాశ్వత పరిష్కారం దిశగా పని చేస్తున్నానని చెప్పారు. అన్ని అంశాలు పరిగణనలోకి తీసుకుని కుల గణన చేపట్టామని, దీనివల్ల ముస్లిం రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. కుల గణనలో బీసీలు ఐదున్నర శాతం పెరిగారని అన్నారు. బీసీలు పెరిగిన విషయం పాయల్ శంకర్ లెక్కలతో సహా చూసిన తర్వాతే అసెంబ్లీలో ఒప్పుకున్నారని చెప్పారు.

**రాహుల్‌గాంధీకి, నాకు మధ్య గ్యాప్ లేదు**

తాను లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ కోరలేదని రేవంత్ రెడ్డి చెప్పారు. రాహుల్ గాంధీతో తన అనుబంధం గురించి తెలియని వారు మాట్లాడితే నాకేం సంబంధం అని ప్రశ్నిం చారు. ప్రతి విమర్శకు తాను స్పందించాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలో సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు.

**టీ కాంగ్రెస్ నేతలతో కేసీ వేణుగోపాల్ చర్చలు**

తెలంగాణ ముఖ్యనేలతో ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్ విడి విడిగా చర్చలు జరిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఏఐసీసీ వ్యవ హారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీతో చర్చించారు. అదే విధంగా పీసీసీ కార్యవర్గం కూర్పు మంత్రి వర్గ విస్తరణపై ఆయన నేతల అభిప్రాయాలను సేకరించారు.

**తెలంగాణ కుల గణన దేశానికే ఆదర్శం : ఖర్గే**

తెలంగాణలోని కాంగ్రెస్ సర్కార్ విజయవంతంగా చేసిన కులగణన దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. 50 రోజుల పాటు ఆక్యూరేట్‌గా చేసిన ఈ సర్వే భేషుగ్గా ఉందని ప్రశంసించారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీని చేసి చూపిన సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి వర్గం, పార్టీ నేతలకు అభినందనలు తెలిపారు. శుక్రవారం పార్లమెంట్‌లో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ భేటీలో సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్వర్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. దాదాపు అరగంట పాటు సాగిన ఈ భేటీలో మల్లికార్జున ఖర్గేకి కుల గణన నివేదికను సీఎం రేవంత్ రెడ్డి అందజేశారు. కుల గణన చేపట్టిన తీరు, ప్రస్తుతం సామాజిక వర్గాల వారీగా తేలిన లెక్కల వివరాలను తెలిపారు. ఈ లెక్కలకు అనుగుణంగా భవిష్యత్‌లో అమలు చేయబోయే రిజర్వేషన్లు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలను వివరించారు. వీటితో పాటు మంత్రి వర్గ విస్తరణ, నూతన పీసీసీ కార్యవర్గంపై చర్చించారు. అలాగే రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

**బహిరంగ సభలకు ఆహ్వానం**

కుల గణన, ఎస్సీ వర్గీకరణ విజయవంతమైన నేపథ్యంలో రాష్ట్రంలో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహించాలని యోచిస్తున్నట్టు మల్లికార్జున ఖర్గేకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. కుల గణనపై సూర్యాపేటలో, ఎస్సీ వర్గీకరణ అంశంపై గజ్వేల్‌లో బహిరంగ సభలు నిర్వహించబోతున్నట్టు తెలిపారు. ఈ రెండు సభలకు ముఖ్య అతిథిగా రావాలని ఆహ్వానం పలికారు. వీటితో పాటు మండల, జిల్లా స్థాయిలో విజయోత్సవ సభలు నిర్వహించనున్నట్టు తెలిపారు. కాగా సీఎం, రాష్ట్ర ముఖ్య నేతల ఆహ్వానంపై ఖర్గే సానుకూలంగా స్పందించారని పార్టీ నేతలు పేర్కొన్నారు.

**సుమారు 25 మందితో రాష్ట్ర పీసీసీ కొత్త కార్యవర్గం**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) కొత్త కార్యవర్గం నియామకం తుది అంకానికి చేరింది. సామాజిక సమతుల్యంతో కూడిన సుమారు 25 మందితో జాబితా సిద్ధం అయినట్లు తెలిసింది. ఇందులో కొత్తగా నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లు, 20కి పైగా వైస్ ప్రెసిడెంట్లకు చోటు కల్పించనున్నారు. ఈ జాబితా నేడో, రేపో అధిష్టానం ప్రకటించనున్నట్టు ఏఐసీసీ వర్గాలు తెలిపాయి. కొత్త కార్యవర్గం కోసం పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, రాష్ట్ర ముఖ్య నేతల నుంచి పలువురి పేర్లను స్వీకరించారు. ఈ జాబితాలోని పేర్లకు పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆమోద ముద్ర వేయగానే, పార్టీ కొత్త కార్యవర్గాన్ని ప్రకటిస్తారు. కాగా ఇప్పటి వరకు ఒకే వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఉండగా, రాష్ట్ర నేతల సూచనలతో తొలిసారి ఆ సంఖ్యను నాలుగుకు పెంచారు. ఇందులో ఎస్సీ, ఎస్టీ, రెడ్డి, మైనార్టీ వర్గాల నుంచి ఒక్కొక్కరికి అవకాశం ఇవ్వనుంది. అయితే, పీసీసీ చీఫ్ బీసీ సామాజిక వర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండడంతో వర్కింగ్ ప్రెసిడెంట్ పదవికి బీసీ సామాజిక వర్గం నుంచి ఎవర్నీ తీసుకునే అవకాశం లేదు. అయితే ఈ నాలుగు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవుల కోసం, ఆయా సామాజిక వర్గాల నుంచి ముగ్గురు చొప్పున మొత్తం 12 మంది పేర్లను రాష్ట్ర నేతలు అధిష్టానానికి అందజేశారు. దీంతో పాటు మరో 15-20 పేర్లను పార్టీ ఉపాధ్యక్షుల పదవులకు సూచించినట్లు తెలిసింది.

## మళ్లీ కన్నీరు పెడుతున్న తెలంగాణ పల్లె

(మొదటి తరువాయి)

వనరులు దోచి పెట్టడంలో ఉన్న శ్రద్ధ.. ప్రభుత్వ పాఠశాలల దీనస్థితిపై లేదా? అమృత్ స్కీంను బామ్మర్దికి అప్పనంగా కట్టబెట్టడంలో ఉన్న తెలివి.. మూసీ ప్రక్షాళన పేరుతో మూటలు కట్టి ఢిల్లీకి కట్టలు పంపడంపై ఉన్న శ్రద్ధ.. భవిష్యత్తు భారతావనికి వారసులైన పసిపిల్లల కడుపు నింపడంలో లేదా?" అని కేటీఆర్ ప్రశ్నించారు. ఢిల్లీ బాసులు.. గల్లీ దోస్తుల ఆకలి తీర్చడం కాదని, ముందు మధ్యాహ్న భోజన పథకంపై దృష్టి పెట్టాలని సూచించారు. కాంగ్రెస్ 420 అబద్ధపు హామీలు, 420 రోజుల చేతకాని పాలన.. ప్రజలకు శాపంగా మారిందని, 420 మంది రైతన్నలు ఆత్మహత్యకు పాల్పడ్డారని అన్నారు. అసమర్థులు అధికార పీఠమెక్కి.. అన్నదాతలను బలిపీఠం ఎక్కిస్తున్నారని ఆరోపించారు. చలనం లేని సీఎం, బాధ్యత లేని సర్కారు వల్ల.. తెలంగాణ పల్లె మళ్లీ కన్నీరు పెడుతోందని పేర్కొన్నారు.

**బీసీలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్**

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ వర్గాలకు అన్యాయం చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. దీనిని బీఆర్‌ఎస్ తరఫున క్షేత్రస్థాయిలో ఎండగడతామని, ఇందుకు సంబంధించి కార్యాచరణకు సిద్ధమవుతున్నామని చెప్పారు. శుక్రవారం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు నివాసంలో ఆ పార్టీ నేతలతో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీల్లాగే బీసీలకు ఇచ్చిన హామీలు కూడా డొల్ల అనే విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఉద్దేశపూర్వకంగానే బీసీ వర్గాల సంఖ్యను ప్రభుత్వం భారీగా తగ్గించి చూపించిందని ఆరోపించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నేతలు మధుసూదనాచారి, గంగుల కమలాకర్, జోగు రామన్న సహా బీసీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. అమెరికాలో ఏప్రిల్ 19న జరగనున్న కెల్లాగ్ ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్-2025కు హాజరు కావాల్సిందిగా కేటీఆర్‌ను కేఐబీసీ ఆహ్వానించింది. ఇవాన్‌స్టన్‌లోని ప్రతిష్ఠాత్మక నార్త్‌వెస్టర్న్ యూనివర్సిటీలో నిర్వహించే ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించాలని కేఐబీసీ ఉపాధ్యక్షుడు చెనాక్షా గోరంట్ల శుక్రవారం ఓ లేఖ ద్వారా కోరారు.

## రెపోరేటును తగ్గించిన ఆర్బీఐ

(మొదటి తరువాయి)

ముగిసింది. గతేడాది డిసెంబర్‌లో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నూతన గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన సంజయ్ మల్హోత్రా ఆధ్వర్యంలో జరిగిన ద్రవ్య పరపతి విధాన సమీక్షలో రెపోరేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.25 శాతంగా ప్రకటించారు. చివరి సారిగా 2020 మేలో ఆర్‌బిఐ వడ్డీ రేట్లను తగ్గించింది. ఆ తర్వాత క్రమంగా 2.50 శాతం మేర పెంచి 6.5 శాతానికి చేర్చింది. గడిచిన రెండేండ్ల నుంచి లేదా వరుసగా 11 ఎంపిసి భేటీల్లోనూ యథాతథంగా ప్రకటించింది. పెరిగిన వడ్డీ రేట్లతో రుణ గ్రహీతలపై తీవ్ర భారం పడుతోంది. అధిక వడ్డీ రేట్లు, జీఎస్టీ పన్నులు, ఆదాయపు పన్నులు, హెచ్చు ధరల భారాలతో ప్రజల కొనుగోలుశక్తి హరించుకుపోయింది. దీంతో మార్కెట్‌లో వినిమయం పడిపోవడంతో.. కార్పొరేట్ల ఆదాయాలపైనా తీవ్ర ప్రభావం పడింది. ఈ నేపథ్యంలోనే పారిశ్రామిక వర్గాలు ప్రభుత్వంపై తెచ్చిన ఒత్తిడితోనే ఇటీవల ఆదాయపు పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచినట్టు రిపోర్టులు వచ్చాయి. తాజాగా వడ్డీ రేట్లను తగ్గించడం ద్వారా మార్కెట్‌లో నగదు ప్రవాహం పెరిగి.. సరుకులకు, రుణాలకు డిమాండ్ పెరుగుతుందని ప్రభుత్వ వర్గాలు ఆశతో ఉన్నాయి.

**జీడీపీ 6.4 శాతం ఉండొచ్చు**

ఆర్బీఐ తాజా ఎంపీసీ భేటీలో రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించినట్టు మీడియాతో గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. దీంతో రెపో రేటు 6.50 శాతం నుంచి 6.25 శాతానికి తగ్గనుందన్నారు. చివరి సారిగా కరోనా పరిణామాలతో 2020 మే నెలలో రెపో రేటును 40 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. ఆ తర్వాత రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, దేశీయంగా ద్రవ్యోల్బణం ఎగిసిపడటంతో రెండేండ్ల పాటు వడ్డీ రేట్లను క్రమంగా పెంచింది. తాజా తగ్గింపుతో గృహ, వాహన రుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25లో భారత జీడీపీ 6.4 శాతంగా ఉండొచ్చని మల్హోత్రా అన్నారు. వచ్చే 2025-26లో 6.7 శాతంగా అంచనా వేశామన్నారు. 2024-25లో రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ 4.8 శాతంగా నమోదయ్యే అవకాశాలున్నాయన్నారు. 2025-26లో ద్రవ్యోల్బణం 4.2 శాతానికి తగ్గొచ్చన్నారు. వాణిజ్య బ్యాంకుల ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉందన్నారు. బ్యాంక్‌ల వద్ద సరిపడా ద్రవ్య లభ్యత ఉందన్నారు. దేశంలో సైబర్ నేరాలు పెరుగుతున్న క్రమంలో వీటిని అరికట్టేందుకు ప్రత్యేకంగా బ్యాంక్.ఇన్ డొమైన్‌ను తీసుకురానున్నట్టు గవర్నర్ తెలిపారు.

## మహారాష్ట్రలో 39 లక్షల ఓట్లు ఎక్కడివి?

(మొదటి తరువాయి)

ఎలా వచ్చాయని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. శుక్రవారం నాడిక్కడ కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శివసేన (ఠాక్రే) నేత సంజయ్ రౌత్, ఎన్‌సీపీ (పవార్) నేత సుప్రియా సూలేతో కలిసి మాట్లాడారు. ఓటర్ల జాబితాలో ఎన్నో అవకతవకలు చోటుచేసుకుంటున్నాయన్నారు. ఓటు కోసం నమోదు చేసుకున్న వారి సంఖ్య కంటే ఎక్కువ మందిని ఎన్నికల సంఘం చూపిస్తోందని తెలిపారు. మహారాష్ట్రలో ఇటీవల జరిగిన ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాపై తాము అధ్యయనం చేశామని, ఎన్నో అవకతవకలు బయటపడ్డాయని అన్నారు. నమోదు చేసుకున్న ఓటర్లతో పోలిస్తే ఎన్నికల సంఘం ప్రకటించిన జాబితా ఎక్కువగా ఉందన్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై తాము ఎన్నికల సంఘానికి ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా ఎన్నికల సంఘం స్పందించి మహారాష్ట్రలో ఓటర్ల జాబితాలో అక్రమాలపై పారదర్శకంగా విచారణ చేయాలన్నారు.2019 అసెంబ్లీ ఎన్నికల తరువాత నుంచి 2024 లోక్‌సభ ఎన్నికల వరకు మహారాష్ట్రలో కొత్తగా 32 లక్షల మంది ఓటర్లు నమోదు కాగా.. కేవలం ఐదు నెలల్లోనే 39 లక్షల మంది ఓటర్లు నమోదు కావడం ఏమిటని రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా బ్లాక్ గెలిచిన నియోజకవర్గాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొత్త ఓటర్లు అధికంగా నమోదయ్యారన్నారు. కేవలం ఇండియా బ్లాక్‌ని ఓడించడానికే బీజేపీ ఎన్నికల సంఘం సహాయంతో సరికొత్త కుట్రకు తెరలేపిందన్నారు.

## జమ్ముకశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్..

(మొదటి తరువాయి)

ముగ్గురు పాకిస్తాన్ ఆర్మీ జవాన్లే కావడం గమనార్హం. పాకిస్తాన్ బోర్డర్ యాక్షన్ టీమ్ సభ్యులు ఫిబ్రవరి 4 అర్ధరాత్రి సరిహద్దు ద్వారా భారత్‌లోకి చొరబడేందుకు ప్రయత్నించారు. వీరిని అడ్డుకోవడానికి భారత సైన్యం కాల్పులు జరిపింది. ఈ కాల్పుల్లో ఏడుగురు చొరబాటుదారులు మృతి చెందారు. దీంతో ఫిబ్రవరి5వ తేదీన కాశ్మీర్ లిబరేషన్ డేగా పాకిస్తాన్ జరుపుకుంది. ఈ నేపథ్యంలో అదే రోజు పాక్ ఆర్మీకి చెందిన జవాన్లు భారత్‌లోకి ప్రవేశించడానికి ప్రయత్నించడం పట్ల సైన్యం అప్రమత్తమై వారి ప్రయత్నాన్ని అడ్డుకుంది. ఇటీవల జమ్ముకశ్మీర్‌లో వరుస ఘటనల్లో పలువురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు కాల్చి చంపాయి. ఈ ఎన్‌కౌంటర్‌లలో పలువురు జవాన్లు కూడా గాయపడ్డారు.

## తూతూ మంత్రంగా కులగణన

(మొదటి తరువాయి)



విలేకరులతో మాట్లాడారు. ముస్లింల ప్రాపకం కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నేతృత్వంలో వారిని బీసీల జాబితాలో చేర్చారని ఆరోపించారు. బీసీలకు అన్యాయం చేసే ఈ నిర్ణయాన్ని బీజేపీ వ్యతిరేకిస్తోందని తెలిపారు. కులం పేరుతో, మతం పేరుతో ప్రజలను విభజించి రాజకీయ లబ్ధి పొందాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందన్నారు. ఆ పార్టీకి, రాహుల్ గాంధీకి ఇది అలవాటుగా మారిందని విమర్శించారు. అంతకుముందు బొగ్గు శాఖ పురోగతిపై కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. 2047 వికసిత్ భారత్ లక్ష్యాల్లో బొగ్గు రంగం కీలకమన్నారు. ప్రపంచ బొగ్గు ఉత్పత్తిలో, వినియోగంలోనూ భారత్ రెండో స్థానంలో ఉందని, బొగ్గు నిల్వల్లో ప్రపంచంలో 5వ స్థానంలో ఉందని తెలిపారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బొగ్గు గని గెవరా మన దేశంలోనే ఉందన్నారు. ఇక కోల్ ఇండియా సంస్థ ప్రపంచంలోనే అతిపెద్ద బొగ్గు ఉత్పత్తి సంస్థ అని పేర్కొన్నారు. భారతదేశంలో బొగ్గు ద్వారానే 74 శాతం విద్యుదుత్పత్తి జరుగుతోందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో వివిధ రంగాల్లో సంస్కరణలు తీసుకొచ్చామని, పారదర్శకంగా కోల్ బ్లాక్స్ వేలం, కమర్షియల్ కోల్ మైనింగ్, పాలసీ రిఫార్మ్స్, కోల్ గ్యాసిఫికేషన్, టెక్నాలజీ వంటి వినియోగం పెరిగిందని తెలిపారు. దీంతో మన బొగ్గు ఉత్పత్తి సామర్థ్యం పెరిగిందని, 2023-24లో 998 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగిందని వివరించారు. 2014లో విద్యుదుత్పత్తి సంస్థల వద్ద కేవలం 4 రోజులకు సరిపడే బొగ్గు నిల్వలు మాత్రమే ఉండేవని, ఎన్డీయే సర్కారు తీసుకొచ్చిన సంస్కరణల కారణంగా.. 21 రోజులకు సరిపడే నిల్వలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు.

## మోడీ అమెరికా పర్యటన షెడ్యూల్ ఖరారు

(మొదటి తరువాయి)

అమెరికా వెళ్లనున్నారని, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ కానున్నారని తెలిపింది. ప్రధాని పర్యటన భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. అమెరికా పర్యటనకు ముందు, ప్రధాని మోడీ ఫ్రాన్స్‌లో పర్యటించనున్నారు. ఫిబ్రవరి 10-12 వరకు ఫ్రాన్స్‌లో నిర్వహించే ఎఐ యాక్షన్ సమ్మిట్‌కు ఆదేశ అధ్యక్షుడు మాక్రాన్‌తో పాటు సహ అధ్యక్షుడిగా వ్యవహరించనున్నారు. దక్షిణ ఫ్రాన్స్‌లోని కాడరాచెలో నిర్వహిస్తున్న అతిపెద్ద ప్రయోగం 'ఇంటర్నేషనల్ థర్మోన్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్ (ఐటిఇఆర్)'ను సందర్శించనున్నారు. ఈ ప్రయోగంలో భారత్ భాగస్వామిగా ఉంది.

## ఎలక్ట్రిక్ బస్సులపై దుష్ప్రచారం నమ్మొద్దు

(మొదటి తరువాయి)

ప్రజలు ఉన్నంత కాలం ఆర్టీసీ ఉంటుందని, ఎలక్ట్రిక్ బస్సుల విషయంలో ఉద్యోగులకు అపోహ, ఆందోళన అవసరం లేదన్నారు. శుక్రవారంనాడాయన బస్‌భవన్ నుంచి వర్చువల్‌లో రెండు విడతలుగా క్షేత్రస్థాయి ఉద్యోగులు, అధికారులతో సమావేశమయ్యారు. సంస్థ పనితీరు, సంక్రాంతి ఆపరేషన్స్, ఉద్యోగుల సంక్షేమం, మహాలక్ష్మి-మహిళలకు ఉచిత రవాణా సౌకర్య పథకం అమలు, తదితర అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా కొందరు ఉద్యోగులు ఎలక్ట్రిక్ బస్సులు, ప్రయివేటీకరణ అంశాన్ని ప్రస్తావించారు. దీనిపై ఆయన సుదీర్ఘ వివరణ ఇచ్చారు. ప్రజలకు కాలుష్యరహిత రవాణా సదుపాయంతో సాంకేతికతను అందుబాటులోకి తెస్తూ, పర్యావరణహితమైన 40 ఎలక్ట్రిక్ బస్సులను 2019లో ఆర్టీసీలో ప్రవేశపెట్టామని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వ ఎలక్ట్రిక్ వెహికల్ (ఈవీ) పాలసీ ప్రకారమే గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్ (జీసీసీ) పద్ధతిన ఈ బస్సులను ఆర్టీసీ సమకూర్చుకుంటున్నదని వివరించారు. డిపోల్లో ఎలక్ట్రిక్ బస్సులతో సహా అన్ని బస్సుల ఆపరేషన్స్ నిర్వహణ పూర్తిగా సంస్థ ఆధ్వర్యంలోనే జరుగుతుందనీ, దీనిలో ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేదన్నారు.

## అమెరికా ఆంక్షలకు ఐసీసీ ఖండన

(మొదటి తరువాయి)

తమ స్వతంత్ర, నిష్పాక్షిక జ్యుడీషియల్ కార్యకలాపాలకు హాని కలిగించాలన్నదే ఈ చర్యల ఉద్దేశ్యమని విమర్శించింది. ఐసిసిపై ఆంక్షలు విధిస్తూ అమెరికా తీసుకున్న చర్యను శుక్రవారం ఖండించింది. ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చింది. ఈ మేరకు ఐసీసీ ఒక ప్రకటన విడుదల చేసింది. న్యాయం కసం, ప్రాథమిక మానవ హక్కుల పరిరక్షణ కోసం సమైక్యంగా నిలబడాల్సిందిగా 125 సభ్య దేశాలకు, పౌర సమాజ సంస్థలకు, అన్ని దేశాలకు పిలుపిచ్చింది. మానవ హక్కుల గ్రూపులు అమెరికా నిర్ణయాన్ని ఖండించాయి. సామూహిక అత్యాచారాలకు పాల్పడుతున్న వారికి ఈ ఆంక్షలను ఒక బహుమతిగా అందించారంటూ విమర్శించాయి. అమెరికా, దాని మిత్రపక్షం ఇజ్రాయిల్‌ను లక్ష్యంగా చేసుకుని నిరాధారమైన దర్యాప్తులు చేపడుతున్నారంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గురువారం ఆంక్షలు విధించారు.

## సంపాదకీయం

# హిందుత్వంపై కాంగ్రెస్‌కు ఎందుకంత ద్వేషం?

కౌరవవంశం వినాశనానికి ధృతరాష్ట్ర, దుర్యోధనులు కారణమన్నట్లు ప్రస్తుత కాంగ్రెస్ వినాశనానికి రాహుల్ గాంధీతోపాటు అతని సహచరులు కారణమవుతున్నారని అనిపిస్తోంది. రాహుల్, సోనియా మెప్పు పొందడానికా అన్నట్లుగా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కూడా ఇటీవల హిందూ వ్యతిరేక వ్యాఖ్యలు చేశారు. గంగలో మునిగితే పేదరికం పోతుందా అని విమర్శించడం హిందువుల మనోభావాలను దెబ్బతీయడమే. ఇఫ్తార్ విందులిస్తే, పాస్టర్లూ మౌల్వీలకు జీతాలు ఇస్తే పేదరికం పోతుందా అని మల్లిఖార్జున ఖర్గే ఎందుకు ప్రశ్నించలేదు? ఇదేనా కాంగ్రెస్ చెప్పే సెక్యులరిజం?దేశంలో మెజారిటీ ప్రజలైన హిందువులు ఒకటవుతున్న తరుణంలో కూడా రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ పార్టీ హిందూ వ్యతిరేకమైన విధానాలు అనుసరిస్తున్నారు. హిందుత్వం గురించి మాట్లాడేవారంతా హింసను ప్రేరేపిస్తారని, ఈ హిందుత్వవాదులందరినీ తరిమికొట్టాలని, ఆరెస్సెస్ బీజేపీలను వ్యతిరేకించాలని చెబుతూ మైనార్టీల పేరుతో ముస్లింలను వెనకేసుకు వస్తున్నారు రాహుల్‌గాంధీ. కాంగ్రెస్ పార్టీ ఆది నుంచి ముస్లిం సంతుష్టీకరణ విధానాలే అనుసరిస్తున్నా రాహుల్‌గాంధీ, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ లాగా ఎప్పుడూ మాత్రం బహిరంగంగా హిందుత్వాన్ని వ్యతిరేకించలేదు, దూషించలేదు. అందుకే ఇంతకాలం దాకా ఆ పార్టీ బతికి బట్టకట్టకలిగింది.ఇటీవల రాహుల్‌గాంధీ తమ పార్టీ ఆరెస్సెస్%-%బీజేపీలతోపాటు భారత రాజ్య వ్యవస్థతో పోరాడుతున్నాం అన్నారు. ఇది చాలా తీవ్రమైన విషయం. ఒక రాజకీయ పార్టీగా ఇతర పార్టీలతో, సంస్థలతో పోరాడటంలో తప్పులేదు కానీ ఏకంగా రాజ్యవ్యవస్థతోనే పోరాడుతామనడం క్షమార్హం కాని నేరం. ఏ ఉద్దేశంతో ఆయన ఆ మాటలన్నారో కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ వివరణ ఇవ్వలేదు. గతంలో కూడా పాకిస్థాన్ లోని ఉగ్రవాదులపై భారత సైనికులు ప్రాణాలకు తెగించి సర్జికల్ స్ట్రయిక్స్, ఎయిర్ స్ట్రయిక్స్ లాంటివి చేస్తే రాహుల్‌గాంధీ 'వీటికి సాక్ష్యాలున్నాయా? వీడియోలు, ఫోటోలు తీశారా?' అని ప్రశ్నించడంతో అంతవరకు ఈ స్ట్రయిక్స్‌తో బిక్కచచ్చిపోయిన పాకిస్థాన్‌కు బలం చేకూర్చి నట్లయింది. రాహుల్‌గాంధీ వేసిన ప్రశ్నలనే వేసి పాకిస్థాన్ మన సైనికుల మనోధైర్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేసింది. అలాగే ఒకవైపు మన సైనికులు భారత సరిహద్దుల్లో డోక్లాం రక్షణ కోసం చైనాతో పోరాడుతుంటే చైనా రాయబారితో రాహుల్ రహస్యంగా సమావేశం కావడమేంటి? అంతేగాక భారత్‌కు బద్ధ వ్యతిరేకిగా భావించే జార్జ్ సోరెస్ లాంటి వారితో స్నేహం చేయడం, విదేశాలకు వెళ్ళినప్పుడల్లా భారత వ్యతిరేక వ్యాఖ్యలు చేయడం, భారత వ్యతిరేకులతో సమావేశమవడం ఎంతవరకు సమంజసం? భారత్ జోడో యాత్రలో కూడా పలువురు దేశ వ్యతిరేకులు, తీవ్రవాద గ్రూపుల నాయకులు పాల్గొనడం కూడా తీవ్ర విమర్శలకు దారి తీసింది. ముఖ్యంగా మణిపూర్‌కు చెందిన ఒక తీవ్రవాద గ్రూపు నాయకుడు భారత్ జోడో యాత్రలో పాల్గొన్న చిత్రాలు మీడియాలో చక్కర్లు కొట్టాయి. సెక్యులరిజం ముసుగులో హిందువులను అణచివేసే ప్రయత్నం జరుగుతోంది. హిందువులంతా ఏకం కాకుండా కాంగ్రెస్ పార్టీ ఎత్తుకున్న కొత్త అస్త్రం కుల గణన. రాహుల్‌గాంధీ ఇటీవల తామే రాజ్యాంగ పరిరక్షకులమంటూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. వాస్తవానికి అదే రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన నిర్ణయాలు కోకొల్లలు. మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం జారీ చేసిన జీవో కాపీలను స్వయంగా రాహుల్‌గాంధీ మీడియా ముందే చించేయడం ఎలా రాజ్యాంగ పరిరక్షణ అవుతుంది? ఎన్నోసార్లు రాష్ట్రాలలోని ప్రభుత్వాలను ఉన్నపళంగా తీసేయడం ఎంతవరకు సమంజసం? దేశంలోని హిందువులంతా చిరస్మరణీయంగా గుర్తుంచుకునే అయోధ్య రామమందిర నిర్మాణం, ప్రారంభోత్సవాన్ని కూడా రాజకీయాలతో ముడిపెట్టింది కాంగ్రెస్ పార్టీ. అయోధ్యలో రామమందిర నిర్మాణానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ న్యాయవాదులు వాదించినా సుప్రీం తీర్పుతో భవ్యమందిరాన్ని హిందువులు తమ స్వంత ఖర్చులతో నిర్మించుకుంటే కూడా సహించలేదు కాంగ్రెస్ పార్టీ. ఆ మందిర ప్రారంభోత్సవానికి అందిన ఆహ్వానాన్ని సోనియా, రాహుల్‌గాంధీలు తిరస్కరించడమే కాకుండా కాంగ్రెస్ నాయకులు ఎవరు అయోధ్య వెళ్ళకూడదంటూ నిషేధం విధించడంతో స్వాభిమానమున్న కాంగ్రెస్ నాయకులు ఎందరో పార్టీ నిర్ణయాన్ని ధిక్కరించి మందిర ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. కొందరు రాజీనామా కూడా చేశారు. ఇలా అడుగడుగునా హిందుత్వ, రాజ్యాంగ వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ పార్టీని జాతీయవాదులు, హిందువులు ఎలా సమర్థిస్తూ ఓట్లు వేస్తారు? ఎన్నికలప్పుడు మాత్రమే హిందువుల మాదిరిగా రాహుల్, ప్రియాంకగాంధీలు గుళ్ళు, గోపురాలకు దండాలు పెడితే గ్రహించలేనంత అమాయకులా ప్రజలు? ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ తన తప్పులను తెలుసుకొని మసలుకోకపోతే కౌరవవంశంలాగానే కాలగర్భంలో కలిసిపోకతప్పదు.

# కొత్త సీఈసీపై సుప్రీం నిర్ణయమేమిటి?



భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) తన విధులు రాజ్యాంగ నిష్ఠతో నిర్వహిస్తుందా? లేదు. అసంబద్ధంగా వ్యవహరిస్తూ అవహేళనకు గురవుతోంది. ఎంత బాధాకరం! అమిత ఆవేదనతో నేను ఈసీఐ పనితీరును ఆక్షేపిస్తున్నాను. ఎందుకు ఈ వ్యాకులత? ఒకప్పుడు ఈసీఐ కర్తవ్య పాలనను నిర్లజ్జగా అభిమానించేవాణ్ణి, గౌరవించేవాణ్ణి. నా వైఖరిని ఎవరు తప్పుపట్టినా లెక్కచేసేవాణ్ణి కాదు. భారతదేశ ఎన్నికల ప్రజాస్వామ్య ఆదర్శప్రాయ విజయాలను ప్రపంచానికి తెలియజేసేందుకు సమస్త దేశాల ఎన్నికల కమిషనర్ల సదస్సును నిర్వహించమని కూడా మన ఈసీఐకి నేను ఒకప్పుడు విజ్ఞప్తి చేశాను. నా సూచన ఈసీఐకి ఒక సామాన్య పౌరుని కితాబుగా భావించాను. అయ్యో! ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. మౌనంగా ఉండలేను. అలా ఉండడమంటే మన గొప్ప రాజ్యాంగ సంస్థ భారత ప్రజాస్వామ్య ప్రస్థానంలో నిర్వహించిన ఘనతర పాత్రను అగౌరవించడమే అవుతుంది. అంతకంటే ముఖ్యంగా మన ప్రజాస్వామ్య పురోగమనానికి ఎదురవుతున్న సవాళ్ళు, సమస్యలను ఉపేక్షించడమే అవుతుంది రాజీవ్ కుమార్ (భారత ఎన్నికల సంఘం 25వ ప్రధానాధికారి సీఈసీ) ఈ మాసాంతంలో పదవీ విరమణ చేయనున్న తరుణాన మన రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్య పాలనా వ్యవస్థ ఒక కఠిన ప్రత్యామ్నాయాన్ని ఎదుర్కొంటున్నది: రాజ్యాంగ నిబద్ధత, లేదంటే రాజకీయ సంక్షోభం. మరింత స్పష్టంగా చెప్పాలంటే నిష్పాక్షికత, తటస్థత, పారదర్శకత ప్రస్ఫుటంగా ఉన్న న్యాయబద్ధమైన పద్ధతి ద్వారా కొత్త సీఈసీ ఎంపిక జరగాలి. లేనిపక్షంలో మనం ఒక ఎడతెగని రాజకీయ సంక్షోభంలో చిక్కుకోవడం అనివార్యమవుతుంది. మన ఇరుగు పొరుగు దేశాలలో వలే ఎన్నికల ఫలితాలు సదా వివాదాస్పదమవుతాయి ఇటువంటి పరిస్థితి మనకు మేలుచేస్తుందా? నిస్సందేహంగా సిగ్గుచేటు అవుతుంది. ఈ శోచనీయ పరిస్థితికి రాజీవ్ కుమారే పూర్తిగా కారకుడు కాదు. ఒకప్పుడు తన విధ్యుక్త ధర్మాన్ని విలక్షణంగా నిర్వర్తించిన భారత ఎన్నికల సంఘం ప్రస్తుత అవనతికి ఆయన వ్యక్తిగతంగా బాధ్యుడు కానే కాదు. ఒక సుదీర్ఘ పతన క్రమం పరాకాష్ఠ దశలో ఆయన నిర్వాచన్ సదన్ (ఈసీఐ కార్యాలయం)కు సీఈసీగా వచ్చారు. తొలి నాలుగు దశాబ్దాల ప్రస్థానంలో ఈసీఐ ఏకసభ్య సంఘంగా ఉండేది. అయితే భారత ప్రభుత్వ విస్తరణ వ్యవస్థగా మాత్రమే వ్యవహరించేది. భారత రాజ్యాంగం తనకు సంక్రమింపచేసిన అధికారాలను చాలా చాలా అరుదుగా మాత్రమే వినియోగించింది. ఎన్నికలలో అక్రమాలపైన, అధికార భారత జాతీయ కాంగ్రెస్ పట్ల ఎన్నికల సిబ్బంది పక్షపాత వైఖరిపైన ఫిర్యాదులు వెల్లువెత్తుతూనే ఉండేవి. అయితే 1972లో పశ్చిమ బెంగాల్ శాసనసభా ఎన్నికలలో పెద్ద ఎత్తున చోటుచేసుకున్న అవకతవకల పైన, 1987 జమ్మూ-కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ స్వేచ్ఛగా, సక్రమంగా లేక పోవడంపైన ఆరోపణలు తీవ్ర స్థాయిలో వచ్చాయి. ఈ రెండు సందర్భాలలో మినహా మరెప్పుడూ ఎలాంటి వివాదాలు ఈసీఐకి చిక్కులు కల్పించలేదు. ఉపేక్షా భావంతో వాటిని అధిగమించగలిగింది. పాలనా పరంగా ప్రభుత్వానికి లోబడి ఈసీఐ వ్యవహరించింది. అయితే ఏనాడూ పాలకపక్షానికి లోబడి, దానికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకోలేదు, వ్యవహరించలేదు. అప్పుడు తిరునెళ్ళై నారాయణ అయ్యర్ శేషన్ (టిఎన్ శేషన్‌గా సుప్రసిద్ధుడు) రంగప్రవేశం చేశారు. భారత ఎన్నికల సంఘంకు ఆయన 10వ ప్రధానాధికారి (1990 %-%96). ఎన్నికల సంఘంకు భారత రాజ్యాంగం కల్పించిన అధికారాలు అన్నిటినీ ఆయన సంపూర్ణంగా చెలాయించారు. శేషన్ ప్రజాస్వామ్యవాది కాదు. నిరంకుశుడు. జగడాలమారి. తెంపరితనంతో వ్యవహరించడం ఆయన స్వాభావిక లక్షణం. పాత ఆనవాయితీలకు స్వస్తి చెప్పారు. ఈసీఐలో భారీ సంస్కరణలు తెచ్చారు. ఎన్నికల సంఘానికి ఒక కొత్త గుర్తింపునిచ్చారు. కర్తవ్య పరాయణతలో కొత్త పుంతలు తొక్కారు. దేశ ప్రజలలో ఒక అపూర్వ ప్రజాస్వామిక చైతన్యాన్ని రగుల్కొలిపారు. అయితే రాజ్యాంగ అవధులు మీరుతున్నారా అన్న భావనకు కూడా శేషన్ ఆస్కారం కల్పించారు. సర్వోన్నత న్యాయస్థానం ఆక్షేపించింది. ఎన్నికల సంఘంలో మరో ఇద్దరు కమిషనర్‌లను నియమించాలని ఆదేశించింది. ఈ చర్యలతో శేషన్ దూకుడుకు కళ్ళెం పడింది. ఆయన తెంపరితనాన్ని సంయమనపరిచింది. ఏతావాతా మేల్కొన్న సింహంలా భారత ఎన్నికల సంఘం నికార్సయిన స్వతంత్రతతో పనిచేయడం ప్రారంభించింది. ఈ చైతన్యశీలత 2004 వరకు కొనసాగింది. శేషన్ అనంతరం సీఈసీలు అయిన ఎమ్ఎస్ గిల్, జెఎమ్ లింగ్డోలు తమ పూర్వీకుని నాటకీయతలకు పోకుండా తమ విధ్యుక్త ధర్మాన్ని రాజ్యాంగ నిష్ఠతో నిర్వర్తించారు. ఈసీఐ స్వతంత్రతను నిలబెట్టారు. విధి నిర్వహణలో కచ్చితమైన తటస్థత పాటించారు. ఎన్నికల నిబంధనలను పాటించని రాజకీయవేత్తలను చట్టంతో జడిపించారు, అదుపు చేశారు. 2002 గుజరాత్ శాసనసభ ఎన్నికల సందర్భంగా ఇది బాగా ప్రస్ఫుటమయింది. ఈసీఐ చరిత్రలో శేషన్ నుంచి లింగ్డో హయాం దాకా స్వర్ణ యుగం. ఈ కాలంలోనే అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పరాజయాల పాలు కావడం, సంకీర్ణ ప్రభుత్వాలు అధికారంలోకి రావడం అధికమయింది. 2004 నుంచి 2018 దాకా ఈసీఐ వివాదాలకు తావివ్వకుండా మామూలు రీతిలో ప్రస్థానించింది. శేషన్, ఆయన తరువాయి సీఈసీలు సాధించిన మార్పులను మరింత ముందుకు తీసుకువెళ్లి, ఎన్నికల క్రీడలో రాజకీయ ఆటగాళ్లు అందరికీ సమాన అవకాశాలు కల్పించడంపై పెద్దగా శ్రద్ధ పెట్టకుండా భద్రంగా వ్యవహరించింది. అయితే సరైన మార్గంలోనే సాగింది. ప్రస్తావిత కాలంలో సీఈసీలు పాలకులు, పాలకపక్షంతో ఘర్షణ పడకుండా వ్యవహరించారు. అయితే ఈసీఐ స్వతంత్రత ఒక ప్రమాణంగా స్థిరపడింది. స్వతంత్ర ప్రతిపత్తితో వ్యవహరించడం ఒక అలవాటు అయింది. అయితే ఆనవాయితీలను పాటించడం మాటున విలువలు క్షీణ ముఖం పట్టడం ప్రారంభమయింది. రాజకీయ తటస్థతనుంచి ఈసీఐ పక్కదారులకు వెళ్లింది. క్షీణపతనాలు కనిపించకపోయినా ఆరంభమయ్యాయి. డిసెంబర్ 2018లో సీఈసీగా సునీల్ అరోరా నియామకంతో, సంస్థాగత స్వతంత్రత కోల్పోయిన, రాజకీయ తటస్థతకు తిలోదకాలు ఇచ్చిన ప్రస్తుత దశలోకి సీఈసీ ప్రవేశించింది.

# కేంద్ర బడ్జెట్‌తో గిరిజనులకు ఒరిగేదేమిటి?



బడ్జెట్‌కి ముందు వెలువరించే ఆర్థిక సర్వే ప్రకారంగా వివిధ తరగతులకు లబ్ధి జరిగేలా బడ్జెట్ రూపొందించవలసిన అవసరం ఉంది. ఆదివాసీ విద్య, వైద్యం విషయమై నిర్లక్ష్యం జరిగిందని ఆర్థిక సర్వే తెలిపింది. దీనికి అనుగుణంగా కాకుండా వివిధ వర్గాలకు అన్యాయం చేసేలా ముఖ్యంగా ఆదివాసులపై మరింత దోపిడీ పెంచేవిధంగా, ఆదివాసీ ప్రాంత వనరులను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెట్టారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గిరిజనుల అభివద్ధికి నిధులు కోత పెట్టారు. రూ.50,65,345 కోట్ల బడ్జెట్‌లో జనాభా నిష్పత్తి ప్రకారం గిరిజనులకు ఏమాత్రం కేటాయింపులు జరిగాయో చూద్దాం. దేశ గిరిజన జనాభా సుమారు 8.8 కోట్లు. జనాభా నిష్పత్తి ప్రకారం కేటాయింపులు 8.6 శాతం అంటే రూ. 5,88,993 కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం ఈ ఏడాది రూ.1,29,249 కోట్లు మాత్రమే కేటాయించి గిరిజనులకు తీరని అన్యాయం చేశారు. ఇందులోనే గిరిజన వ్యవహారాల శాఖకు ఈ ఏడాది కేవలం రూ.14,925 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నారు. గిరిజనుల అభివృద్ధికి నేరుగా ఉపయోగపడే రంగాల్లో కేటాయింపులు పూర్తిగా తగ్గించి కార్పొరేట్లు, బడా కాంట్రాక్టర్లు, ధనవంతులకు లబ్ధి చేకూర్చే రంగాల్లో మాత్రం గణనీయమైన కేటాయింపులు చేశారు. ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు గతేడాది రూ.440 కోట్లు కేటాయించగా ఈ ఏడాది రూ.313 కోట్లు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు గతేడాది రూ.2432 కోట్లు కేటాయించగా ఈ ఏడాది రూ.30 కోట్లు మాత్రమే అదనంగా పెంచి చూపించారు. దేశంలో గణనీయంగా పెరుగుతున్న గిరిజన విద్యార్థుల సంఖ్యతో పోల్చుకుంటే ఇవి ఏ మాత్రం సరిపోదు. రాజ్యాంగబద్ధంగా 275(1) అధికరణ ద్వారా షెడ్యూల్డ్ ప్రాంత గిరిజనుల అభివృద్ధికి గ్రాంట్‌గా ఇవ్వాల్సిన నిధులను సైతం పెంచకపోవడం దుర్మార్గం. దీనికి గతేడాది రూ. 1541 కోట్లు కేటాయించగా ఈ ఏడాది ఒక్క రూపాయి కూడా అదనంగా కేటాయించలేదు.

ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో భాగంగా తెలంగాణ, ఆంధ్రలో గిరిజన యూనివర్సిటీలు మంజూరు చేసి పదేళ్లు దాటినా అతీగతీ లేదు. ఈ బడ్జెట్‌లో ఆంధ్ర, తెలంగాణ యూనివర్సిటీలకు కలిపి ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా గిరిజనులను కేంద్రం మోసం చేసింది. రాజ్యాంగం ప్రకారం గిరిజనులకు హక్కుగా కేటాయింపులు చేయాల్సిన గిరిజన సబ్‌ప్లాన్‌ను సైతం రద్దు చేసింది.

ఆదివాసీలకు ఉపాధి వంటి రంగాల్లో కీలకమైన స్కిల్ డెవలప్‌మెంట్‌కు నిధులను అధికంగా కేటాయించకపోవడం బాధాకరం. ఆదివాసీ నిరుద్యోగులు ఉద్యోగావకాశాలు పొందేలా ఈ బడ్జెట్‌లో కేటాయింపులు లేవు. చేసిన కొద్దిపాటి కేటాయింపు సైతం డేటా సెంటర్లకు లాభాలు కల్గించేలా ఉంది. ఈ రంగానికి బడ్జెట్‌లో రూ.317 కోట్ల నిధులు కేటాయించారు. గత ఏడాది రూ.470 కోట్లు కేటాయించారు. అంటే పోయిన సంవత్సరం కేటాయించిన బడ్జెట్‌లో కోత విధించారన్నమాట.

గిరిజనుల్లో పారిశ్రామిక వ్యాపార అవకాశాలు పొందే విధంగా కేటాయింపులు లేవు. గతేడాది చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు సంబంధించి బడ్జెట్ కేటాయింపులు చూసినప్పుడు గతేడాది రూ.10,881 కోట్లు ఈ ఏడాది రూ.2116 కోట్లు నిధులు మాత్రమే కేటాయించారు. ఆ నిధుల కేటాయింపు కూడా కార్పొరేట్ సంస్థల ఖాతాలో స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో పోతుంది. గిరిజన శాఖల నిధులను ప్రభుత్వం దారి మళ్లిస్తున్నది. ఉదాహరణకు గత ఏడాది రూ.16,300 కోట్లు నిధులను హైవే రోడ్లకు కేటాయించారు. ఇదిలా వుండగా ఆదివాసుల గ్రామాల్లో రోడ్లు, మౌలిక వసతులు లేని కారణంగా రోజూ డోలీ మోతలే కనిపిస్తాయి. పైగా కేటాయించిన నిధులను కూడా ఖర్చు చెయ్యడం లేదు. బడ్జెట్ కేటాయింపులలో ఆదివాసీలకు ఉపాధి భరోసా ఇవ్వలేదు. బడ్జెట్ కేటాయింపులో కేవలం రూ.2 వేల కోట్ల నిధులు చూపించారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో నియామకాలు లేవు. బ్యాక్‌లాగ్ పోస్టుల ఊసే లేదు. వలసల నివారణకు చర్యలు లేవు. అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలపై ఎటువంటి నిధులూ కేటాయించలేదు. 2021-22 కేంద్ర బడ్జెట్‌లో రూ.155 కోట్ల నిధులు కేటాయించిన తర్వాత ఇప్పటి వరకూ రూపాయి కేటాయించలేదు.

గత ఏడాది ఆర్టికల్ 275(1) ప్రకారం రూ.1541 కోట్లు కేటాయించగా ఈ ఏడాది బడ్జెట్ కేటాయింపులు లేవు. ఈ నిధులు ఎక్కువగా ఆదివాసీ ప్రాంతంలో సంక్షేమం కోసం ఖర్చు చేస్తుంది. ఐటిడిఎలో ఈ నిధులతోనే గతంలో సంక్షేమ పథకాలకు కొంత సహాయం అందేది. ఇప్పుడు నిధులు లేక ఐటిడిఏలు ఉత్సవ విగ్రహాలుగా తయారయ్యాయి.

ప్రధాన మంత్రి జన్మభూమి యోజన (పి.ఎమ్ జన్మన్) లక్ష్యం ప్రాథమిక సదుపాయాల కల్పన, ఆరోగ్యం, విద్య, ఆవాసాల నిర్మాణం, పోషకాహారం అందించడం. దేశంలో 75 రకాల ఆదిమజాతి పివిటిజి వెనుకబడిన ఆదివాసీ గిరిజన తెగల వారు జీవిస్తున్నారు. బడ్జెట్ కేటాయింపులు వారి జీవన ప్రమాణాలు పెంచేవిధంగా లేవు. ఆదివాసులకు ఇళ్ల నిర్మాణానికి, మౌలిక వసతులు, విద్య, వైద్యం, పౌష్టికాహారం కల్పించేందుకు పివిటిజి పథకాన్ని 2023 అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు వ్యాలీ బల్లుగూడలో ప్రధాని వర్చువల్‌గా ప్రారంభించారు. ప్రతిష్టాత్మకంగా ఈ పథకానికి ఐదేళ్లపాటు ఖర్చు చెయ్యడానికి రూ.24 వేల కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రచారం చేశారు. ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.6 వేల కోట్లు కేటాయించారు

# ఫిబ్రవరి 10న ఇంద్రపార్క్ దగ్గర నిర్వహిస్తున్న మహా ధర్నాను జయప్రదం చేయండి

**-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు తుమ్మలగూడెం యాదయ్య**



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 07(తరంగాలు):** కేంద్ర బడ్జెట్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి రెండు లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని, అన్ని వర్గాల అభివృద్ధికి సరైన నిధులు కేటాయించాలని ఈ నెల 10న హైదరాబాదులోని ఇంద్ర పార్క్ వద్ద నిర్వహిస్తున్న మహాధర్నాలో వ్యవసాయ కూలీలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులు, కార్మికులు కర్షకులు, వృత్తిదారులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు తుమ్మలగూడెం యాదయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఆత్మకూరు(ఎం) మండల పరిధిలోని కూరెళ్ళ గ్రామంలో వ్యవసాయ కూలీల స్థితిగతులను అధ్యయనం చేస్తూ, ఈ సందర్భంగా తుమ్మలగూడెం యాదయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గిస్తు పథకాన్ని ఎత్తివేయాలని కుట్రను చేస్తుందని విమర్శించారు. మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో 2 లక్షల కోట్లు రూపాయలు కేటాయించవలసిన గ్రామీణ ఉపాధి చట్టానికి కేవలం 86 వేల కోట్ల రూపాయలు కేటాయించడం చాలా దారణమని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీకి, సామాజిక అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ను పరిశీలిస్తే సంపన్నుల కోసమే అన్నట్టుగా ఉంది తప్ప పేదలకు ఓరగపెట్టింది ఏమీ లేదని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత కార్మికులకు, దళితులకు, గిరిజనులకు, మైనార్టీలకు, ఓబీసీలకు, మహిళలకు తగిన నిధులు కేటాయిస్తే వారు అభివృద్ధి చెందితేనే ఈ దేశం ముందుకు పోతుందని దానిని బిజెపి విస్మరించి బడా పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు నిధులు కేటాయిస్తూ ఊడిగం చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై అన్ని వర్గాల ప్రజలు తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని వర్గాలకు సంబంధించిన ప్రజలు బిజెపి ప్రవేశపెట్టిన బడ్జెట్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్నారని అందులో భాగంగానే ఈ నెల 10న వేలాది మందితో హైదరాబాదులో మహా ధర్నా నిర్వహిస్తున్నామని ఈ ధర్నాకు ప్రజలంతా పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వ మహిళా సంఘం గ్రామ అధ్యక్షులు పున్నం అండాలు కప్పల లక్ష్మి నరసమ్మ రాజమ్మ మల్లమ్మ లింగమ్మ పూలమ్మ రామ్ అక్క గీతమ్మ నాగమణి కలమ్మ అంజమ్మ యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన క్యాలెండర్ ను అవిష్కరించిన తాజామాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 07(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో పల్లెర్ల తాజా మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ సభ్యులు సోలిపురం మల్లారెడ్డి కానుకన్యూస్ దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కానుక దినపత్రిక ప్రతిరోజు ప్రజాప్రతినిధులకు ప్రజలకు సామాన్యులకు అధికారులకు మధ్య నిజమైన తాజా సంఘటనలు వార్తలను చేరవేస్తుందని నిజాన్ని నిర్భయంగా రాయడంలో చూపడంలో అందరికంటే ముందు ఉంటు ప్రజలకు ప్రభుత్వనికి మధ్యవర్తిత్వం వహిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీ రామలక్ష్మయ్య,బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ తండా నరసింహా నరేందర్ రెడ్డి,నాగయ్య గోపాలు నరసయ్య శ్రీను, సురేష్,శ్రీనివాసు,మల్లేష్, గోపీనాథ్,మణికాంత్,స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## టీజెయు2025 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 07(తరంగాలు):** హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన టీ జె యు 2025డైరీ, క్యాలెండరు ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హాజరయ్యారు. అనంతరం సన్మాన కార్యక్రమం లో భాగంగా వారిని శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన జనతా టీవీ రిపోర్టర్,తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఫసి యుద్దీన్, జిల్లా గౌరవ అధ్యక్షులు మత్యాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ఏర్పాటుకు రైతులు సహకరించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



**వరంగల్ ప్రతినిధి,7 ఫిబ్రవరి, తరంగాలు :** గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూ సేకరణ పై రైతులు ఎలాంటి అపోహలు చెందవద్దని,మెరుగైన పరిహారం అందించే విధంగా కృషి చేస్తామని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి గ్రీన్ ఫిల్డ్ ఎక్స్ప్రెస్ హైవే ఏర్పాట్లు భూ సేకరణకై గీసుగొండ మండలం ఉకల్, మచ్చాపూర్, గ్రామాలకు చెందిన రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దేశాభివృద్ధికి రహదారులు చాలా అవసరమని, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ద్వారా జిల్లా అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ఏర్పాటుకు రైతులు తమ భూములను అందించి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసిల్దార్ రియాజుద్దీన్, జాతీయ రహదారుల సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ దివ్య,టీం లీడర్ సంపత్ కుమార్, పర్యవేక్షకులు శ్రీకాంత్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ సేన జిల్లా ఇంచార్జి అధ్యక్షుడిగా వాంకుడొత్ తరుణ్ నాయక్



**కేసముద్రం, ఫిబ్రవరి 7, (తరంగాలు)** కేసముద్రం పట్టణ మున్సిపల్ కు చెందిన వాంకుడొత్ తరుణ్ నాయక్ ని కేటీఆర్ సేన మహబూబాబాద్ జిల్లా ఇంచార్జి అధ్యక్షుడుగా నియమిస్తూ కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తరుణ్ నాయక్ మాట్లాడుతూ గత ఎలక్షన్లు కమిట్మెంట్ తో బిఆర్ఎస్ పార్టీలో చేసిన పనులను చూసి నా పై నమ్మకంతో నాకు కెటిఆర్ సేన జిల్లా ఇంచార్జి అధ్యక్షుడుగా అవకాశం కల్పించిన మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,ఎమ్మెల్సీ రవీందర్ రావు,సత్యవతి రాథోడ్ , మాజీ ఎంపీ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు కవిత,మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్,కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ ,యువజన నాయకులు మురళీధర్ రెడ్డి,చిర్ర యకాంతం గౌడ్,రఘువీర్ రాథోడ్,సాయి కృష్ణ ,రాహుల్ నాయుడు లకు కృతజ్ఞతలు తెలిపారు .మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా కెటిఆర్ సేనను బలోపేతం చేస్తామన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన 420 హామీలు నెరవేర్చేదాక ప్రజల తరపున కొట్లాడుతామన్నారు. అధికార పార్టీ ఆగడాలను మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలలో ఎండగడతామన్నారు. తెచ్చుకున్న తెలంగాణ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి పాలనలో కుక్కలు చింపిన విస్తరాకులా తయారైందని అన్నారు. తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష అని మల్లోక్కసారి కేసీఆర్ ముఖ్యమంత్రి ని చేసే దాకా విశ్రయించమని ఈ సందర్భంగా తెలిపారు.

## వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా అవసరం

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా**

**-టీఎస్ జేయు ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా పత్రాలు అందజేత**



**వరంగల్ ప్రతినిధి,7ఫిబ్రవరి, తరంగాలు :** టీ.ఎస్.జే.యు రాష్ట్ర అధ్యక్షుడు నారగోని పురుషోత్తం గౌడ్ ఆధ్వర్యంలో వరంగల్ టీఎస్ జేయు యూనియన్ సభ్యులందరికీ ఐదు లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని అందజేశారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో దీనికి సంబంధించిన బీమా పత్రాలను జిల్లా కలెక్టర్ సత్య శారదా చేతుల మీదుగా సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారు. ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. టీఎస్ జెయు ఆధ్వర్యంలో జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించడం నిజంగా అభినందించదగ్గ విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం గౌడ్ నారగోని,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్,సహాయ కార్యదర్శి రావుల నరేష్, జిల్లా అధ్యక్షులు కందికొండ మోహన్, ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి, ఉపాధ్యక్షులు లింగబత్తిని కృష్ణ, కందికొండ గంగరాజు, ఈద శ్రీనాథ్, బత్తుల సత్యం, వల్లెపు భాగ్యరాజ్ సభ్యులు కౌడగాని మోహన్ రావు, నీరుటి శ్రీహరి, అడుప అశోక్, మంతెన సురేష్, అవినాష్, బొక్క రాజు తదితరులు పాల్గొన్నారు.

## యెల్లంల సంజీవరెడ్డి తల్లి దశదినకర్మకు హాజరైన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 07(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం చామాపూర్ గ్రామం నేడు మూటకొండూరు మండలం చామాపూర్ గ్రామంలో యెల్లంల సంజీవరెడ్డి తల్లి దశదినకర్మకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శుక్రవారం రోజు హాజరై యెల్లంల సంజీవరెడ్డి తల్లి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ పైళ్ళ సోమిరెడ్డి, టిపిపిసి నాయకులు అడ్వకేట్ యుగంధర్,బీసు శ్రీకాంత్ గౌడ్, నారాగోని అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## చంద్రుగొండ చెరువు శిఖం భూమిని కాపాడాలి

**-డీఈవో శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేసిన చంద్రుగొండ గ్రామస్తులు**



**నెక్కొండ,ఫిబ్రవరి 7( తరంగాలు):** నెక్కొండ మండలం చంద్రగొండ గ్రామంలోని చెరువు శిఖం భూమిని కాపాడాలని చంద్రుగొండ గ్రామస్తులు డీఈవో శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా గ్రామస్తులు మాట్లాడుతూ చంద్రుగొండ ఊరకుంట చెరువులో చెరువు శిఖం భూమిని పేపర్ విలేకర్ సంగని మధు అక్రమంగా కబ్జా చేసి అందులో నిర్మాణం చేశారని అన్నారు. అక్రమంగా చెరువు శిఖం భూమిని కబ్జా చేయడంతో కుంటలోని నీరు వృధాగా బయటకు వెళ్లగొడుతూ రైతులకు, పశువులకు నీళ్లు తాగడానికి నీళ్లు లేకుండా వృధాగా పోతున్నాయని అన్నారు. చంద్రుగొండ చెరువు శిఖం భూమిని తక్షణమే సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేసి చెరువు శిఖం భూమిని కాపాడాలని చంద్రగొండ గ్రామస్తులు నర్సంపేట ఆర్డీవో ఆఫీసుకు వెళ్లి డీఈవో శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ గ్రామస్తులు, రైతులు తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 07(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ సాయినగర్ కాలనీకి చెందిన మధు (భాష ) ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా శుక్రవారం సాయినగర్ కాలనికి చెందిన వాట్సాప్ గ్రూప్ సభ్యులు అందించిన 9,001రూపాయలు మరియు 50 కేజీల బియ్యంను బాధిత కుటుంబనికి అందించారు.ఈ కార్యక్రమంలో కాంబోజు మహేందర్,మోత్కూర్ రమేష్, జిట్టా నరేష్,వేణు,బోడిగే శ్రీహరి, ప్రవీణ్ పాల్గొన్నారు.

# వివిధ వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 07(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ శుక్రవారం రోజున వివిధ వివాహ కార్యక్రమాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మందాడి ఉపేందర్ రెడ్డి కూతురు వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యేలు



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 07(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ఆర్డీఓ ఏవో టిజిఓ రాష్ట్ర కోశాధికారి మందడి ఉపేందర్ రెడ్డి-నిర్మల ల కుమార్తె శ్రీనిధి-వినీత్ రెడ్డిల వివాహం పెద్ద అంబర్పేట్ నిధి కన్వెన్షన్లో వివాహ జరిగింది. ఈ వివాహానికి భువనగిరి తాజామాజీ శాసనసభ్యుడు పైళ్ళ శేఖర్ రెడ్డి ,ఆలేరు మాజీ శాసనసభ్యుడు బూడిద బిక్షమయ్య గౌడ్ మరియు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి,ముద్ర దినపత్రిక యజమాని ఎల్మినేటీ ఇంద్రారెడ్డిలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు.వీరివెంటా కుతాడి సురేష్, వాళ్ళపూ విజయ్, పల్లేపాటి కొండల్, నాగారం నరేష్,తదితరులు ఉన్నారు.

# నూతన చేపల మార్కెట్ ప్రారంభోత్సవం

-పాల్గొన తాజామాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి తాజామాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 07(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో మోత్కూరు-భువనగిరి ప్రధాన రహదారిలో పల్లెర్ల తాజామాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి తాజామాజీ ఎంపీటీసీ సభ్యులు సోలిపురం మల్లారెడ్డిలు దండు మల్లేష్ కి చెందిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి చేపల మార్కెట్ ని శుక్రవారం రోజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీ రామలక్ష్మయ్య బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ తండా నరసింహా నరేందర్ రెడ్డి నాగయ్య గోపాలు నరసయ్య శ్రీను సురేష్ శ్రీనివాసు మల్లేష్ గోపీనాథ్ మణికాంత్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాల పనితీరు మెరుగుపడాలి









-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**వరంగల్ ప్రతినిధి , 7 ఫిబ్రవరి, తరంగాలు:** జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల పనితీరు మెరుగుపడాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు,రెసిడెన్షియల్ పాఠశాలలు,కళాశాలల నిర్వహణపై మండల ప్రత్యేక అధికారులు, ప్రిన్సిపాళ్లతో కలెక్టరేట్లో బుధవారం కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు.ఇటీవల తాను (కలెక్టర్) స్వయంగా తనిఖీ చేసిన వసతి గృహాలు,జిల్లా ఉన్నతాధికారులు, మండల ప్రత్యేకాధికారులు హాస్టళ్లను తనిఖీ చేసిన సమయంలో గమనించిన లోటుపాట్లను ప్రస్తావిస్తూ వాటిని చక్కదిద్దుకోవాలని, లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. హాస్టళ్ల నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల పట్ల తమ స్వంత పిల్లల్లా శ్రద్ధ వహిస్తూ, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యాబోధన, సరైన వసతి సదుపాయాలను కల్పించాలన్నారు. ముఖ్యంగా ఆదివారం మెనులో విద్యార్థులకు అందించే భోజనం ఫోటోలు గూగుల్ షీట్ లో పంపాలని ఆదేశించారు.ఆకస్మిక తనిఖీ చేపటడతామని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి,డిఆర్ ఓ విజయలక్ష్మి,జెడ్పి సీఈఓ రామిరెడ్డి,డిఆర్డీఓ కౌసల్యాదేవి,డీఈఓ జ్ఞానేశ్వర్, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు,సంక్షేమ వసతి గృహాల ప్రిన్సిపాళ్లు, హాస్టల్ వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సేంద్రీయ సాగు వైపు మొగ్గు చూపాలి





**కేసముద్రం,ఫిబ్రవరి 7, (తరంగాలు)** కేసముద్రం మండలంలో కల్వల గ్రామ శివారులో, నేచురల్ ఫార్మింగ్ విధానములో, వివిధ రకాల పంటలు సాగుచేసిన గంట దామోదర్ రెడ్డి గారి , పంట క్షేత్రాలను, జిల్లా వ్యవసాయ అధికారి, ఎం విజయనిర్మల, మహబూబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచారకులు, అజ్మీర శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న,తో కలిసి, సందర్శించడం జరిగింది, రైతు గంట దామోదర్ రెడ్డి, మాట్లాడుతూ, తమకు ఉన్న, 11 ఎకరాల విస్తీర్ణంలో, 22 రకాల పసుపు సాగు తో పాటు, వివిధ రకాల, పప్పు దినుసులైన పెసర మినుములు, కందులు, ఉ, నూనె గింజ పంటలైన, వేరుశనగ, తెల్ల నువ్వులు, మరియు వివిధ రకాల చిరుధాన్యపు పంటల సాగును, అదేవిధంగా ఆరుతడి పంటగా వరి సాగు చేస్తున్నట్లుగా వారు వివరించారు.జిల్లా వ్యవసాయ అధికారి ఎం విజయనిర్మల, మాట్లాడుతూ నేచురల్ ఫార్మింగ్ విధానంలో తక్కువ ఖర్చుతో సాగు చేసిన పంట క్షేత్రాలను మరియు ఉత్పత్తులను పరిశీలించడం జరిగింది. వారు మాట్లాడుతూ జిల్లాలో రైతు సోదరులు, తక్కువ ఖర్చుతో సేంద్రియ సాగు మరియు నేచురల్ ఫార్మింగ్ సాగు పద్ధతులలో వ్యవసాయ పద్ధతులు అనుసరించి తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు సాధించాలని వారు కోరారు, అదేవిధంగా ఈ విధానంలో సాగు చేసిన ఉత్పత్తులకు దేశీయ మార్కెట్లో ఎక్కువ డిమాండ్ ఉన్నందున రైతు సోదరులు,రసాయన పద్ధతులను తగ్గించి సేంద్రియ సాగు వైపు మొగ్గు చూపాలని వారు కోరారు. విపరీతమైన రసాయన ఎరువుల వాడటం వలన, భూమి కాలుష్యం, గాలి కాలుష్యం, నీరు కాలుష్యం, ఏర్పడి మానవుల ఆరోగ్యం క్షమిస్తుందని, వారు కోరారు. అదేవిధంగా విపరీతమైన రసాయన ఎరువుల వాడకం వలన వాతావరణంలో విపరీతమైన మార్పులు వచ్చి ఉష్ణోగ్రతలు పెరిగి, జీవవైద్యానికి దారితీస్తుందని వారు కోరారు.అనంతరం ఈ యాసంగి సీజన్ నుంచి వ్యవసాయ విస్తరణ అధికారులు నిర్వహించే డిజిటల్ క్రాప్ బుకింగ్ సర్వేను ఆమె పరిశీలించారు, అనంతరం రైతు ప్రాసెసింగ్ చేస్తున్నటువంటి, పసుపు కొమ్ములను గన్ని బ్యాగ్ లో ఉంచి పసుపు కళాయి ద్వారా ఉడకబెట్టుకున్నటువంటి విధానాన్ని పరిశీలించారు. అనంతరం రైతు సాగు చేసినటువంటి పసుపు బంచ్ కొమ్ము తూకము 2 కేజీల 870 గ్రాములు ఉండడం గమనించారు.ఈ కార్యక్రమంలో సాంకేతిక వ్యవసాయ అధికారులు, రాజు మరియు మోహన్ గార్లు మరియు వ్యవసాయ విస్తరణ అధికారి కల్వల, మరియు రైతులు పాల్గొన్నారు.

# యెల్లంల సంజీవరెడ్డి తల్లి దశదినకర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుడుదుల నగేష్



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 07(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం చామాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మోటకొండూరు మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఎల్లంల సంజీవరెడ్డి తల్లి యొక్క దశదినకర్మలో పాల్గొని సంజీవ రెడ్డి తల్లి చిత్రపటానికి నివాళులర్పించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కుడుదుల నగేష్. ఈ కార్యక్రమంలో మోటకొండూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగాపురం మల్లేష్,మోతె పిచ్చిరెడ్డి,సుబ్రహ్మణ్యం,సురేందర్ రెడ్డి, కొల్లూరు స్వామి, పల్లె సంతోష్ గౌడ్, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో తరంగాలు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**-క్యాలెండర్ ను ఆవిష్కరించిన క్యాంప్ ఇంచార్జ్ తంబూరు దయాకర్ రెడ్డి**

**ఖమ్మం జిల్లా బ్యూరో/ఫిబ్రవరి 5(తరంగాలు) ఖమ్మం :**
రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎవరికి ఆధరక, ఎవరికి బెదరక, నిజాన్ని నిర్భయంగా రాస్తూ,ప్రజా సమస్యలను ప్రజల్లోనికి, అధికారుల దృష్టికి తీసుకువెళుతూ... ప్రజాదరణ పొందుతు ప్రతి దినము ప్రజల హృదయాల్లో దూసుకు పోతున్న తరంగాలు దినపత్రిక క్యాలండర్ ను ఖమ్మం జిల్లా బ్యూరో బి.అప్పారావు ఆధ్వర్యంలో రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఇన్చార్జి తంబూరు దయాకర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ రాబోతున్న రోజుల్లో కూడా తరంగాలు దినపత్రిక ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోవాలని, నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజల గుండెల్లో నిలవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా పాలకులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన తిమ్మంపేట క్రీడాకారుడు



**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 7,(తరంగాలు ):**
గత నెల 31వ తేదీన జనగామ లోని ప్రిస్టన్ కళాశాల మైదానంలో జరిగిన జనగామ జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ సీనియర్ పురుషుల విభాగం క్రీడలలో ఎంపికలు నిర్వహించారు . ఈ ఎంపిక లలో తిమ్మంపేట పాఠశాల పూర్వ విద్యార్థి పులిగిల్ల రాజేష్ మంచి క్రీడా నైపుణ్యంతో, క్రీడా ప్రతిభ ను కనబరిచి తెలంగాణ 11వ సీనియర్ పురుషుల రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనాడు . పి రాజేష్ ప్రస్తుతం హనుమకొండ లో గల కాకతీయ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఈ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు ఈనెల 8 మరియు 9 వ తేదీలలో వరంగల్ జిల్లా బొల్లికుంటలోని వాగ్దేవి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ లో జరుగుతాయని కోచ్ కొండ రవి ఫిజికల్ డైరెక్టర్ తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారు డిని క్రీడా పోషకులు,క్రీడాదాత చాడ ప్రవీణ్ రెడ్డి క్రీడా కారుని అభినందిస్తూ రాష్ట్రస్థాయిలో జరిగే సాఫ్ట్ బాల్ క్రీడలలో మంచి ప్రతిభను, క్రీడా నైపుణ్యాన్ని కనబరిచి జాతీయ స్థాయికి పోటీలకు ఎంపిక కావాలని, మన గ్రామానికి మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని తెలిపారు. గ్రామ సర్పంచ్ మంద మల్లేష్ క్రీడాకారుడిని అభినందించారు. ఈ రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారుని జనగామ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ శ్రీ భగత్ , కోచ్ కొండా రవి, గ్రామ పెద్దలు అభినందించారు.

## యాదగిరి అమరత్వం స్ఫూర్తి తో
# మిర్చి రేటు పంపు కై పోరాడుదాం

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 07 (తరంగాలు)**
ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి విప్లవోద్యమము లోకి దూకిన కర్నాటి యాదగిరి అమరత్వం స్ఫూర్తి మిర్చి రైతులు రేటు పెంపుకై పోరాడాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. సిపిఐ ఎంఎల్ ప్రజాపందా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకులు, నిజాంబాద్ జిల్లా కార్యదర్శి కర్నాటి యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మరణించారు.ఆయన సంతాప సభలు రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 4 నుండి 10 వరకు గ్రామ గ్రామ గ్రామాన జరపాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట కమిటీ పిలుపునిచ్చింది. అందులో భాగంగా నేడు మహబూబాబాద్ లోని సిపిఐ ఎంల్ మాస్ లైన్ జిల్లా ఆఫీస్ వద్ద ఆయన చిత్రపటానికి పూలు చల్లి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆరుగాలం కష్టపడ్డ మిర్చి రైతులు మార్కెట్ తీసుకురాగానే ధర పడిపోతే ఆవేదనలు ఎవరు అర్థం చేసుకోవటం లేదని రవి ఆరోపించారు. గత సంవత్సరం 22 వేలకు ఒక కింటా అమ్మిన మిర్చి నేడు 12000 కూడా లేకపోవడం కారణం ఎవరన్నారు. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతు అప్పుల తీరక ఆత్మహత్యలే శరణ్యమా అనే పరిస్థితి ఏర్పడిందన్నారు.మాది రైతు ప్రభుత్వం రైతుల శ్రేయసే మా బాధ్యత అంటూ అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం మిర్చి రైతుల బాధలు పట్టడం లేదని అన్నారు. రైతుల సమస్యలపై అధికార ప్రతిపక్ష పార్టీలు మొసలి కన్నీరు తప్ప రైతులకు ఒరిగేది సూన్యమన్నారు. అందుకే మిర్చి రైతాంగం,ప్రజలు యాదగిరి అన్న పోరాట స్ఫూర్తితో తమ న్యాయమైన డిమాండ్లను సాధించుకోవటానికి



పోరాడాలని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా సంస్థ నారాయణపురం మండలంలో జన్మించిన యాదగిరి ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి విప్లవోద్యమ నిర్మాణం కోసం నిజామాబాద్ జిల్లా లో సుదీర్ఘకాలం పనిచేశారని అన్నారు. బీడీ వర్కర్స్ యూనియన్ నిర్మాణం కోసం, సిరిసిల్ల ప్రాంతంలో గ్రామాలలో దళితులపై జరుగుతున్న కుల వివక్షత వ్యతిరేకంగా నిర్మాణాత్మక పోరాటాలు కొనసాగించాడని కొనియాడారు. ప్రజాపందా అగ్ర నాయకుడు కామ్రేడ్ డీవీకే తో కలిసి ఉత్తర తెలంగాణ విప్లవోద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించాడని అన్నారు.ఆర్మూరు ప్రాంత రైతాంగ పోరాటంలో ముందుండి నాయకత్వం వహించాడని అన్నారు. ఈ క్రమంలో అక్రమ కేసులు తీవ్ర నిర్బంధం జైలు జీవితం రహస్య జీవితం అనుభవించాడని అన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చటానికి లేబర్ కోట్లు తీసుకొచ్చిందని, రైతు పంటకు గిట్టుబాటు ధర చట్టం చేస్తానని ఇచ్చిన హామీని విస్మరించిందని నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూస్తూ అధిక ధరలను తగ్గిస్తామని ఇచ్చిన హామీలను విస్మరిస్తే ఐక్యంగా పోరా పోరాటం చేయాల్సిన నేటి తరుణంలో యాదగిరి లాంటి అపార అనుభవం ఉన్న నాయకుడు లేకపోవడం తీరని లోటు అని అన్నారు.ఇలాంటి తరుణంలో యాదగిరి మృతి తీరని లోటు అని ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవటానికి పీడిత ప్రజలు ఐక్యం కావాలని రవి కోరారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ డివిజన్ సహాయ కార్యదర్శి బిళ్లకంటి సూర్యం.మాట్లాడుతూ పీడిత ప్రజలను ఐక్యం చేసి వర్గ పోరాటాలను తీవ్రతరం చేయటమే అమరులకు మనం ఇచ్చిన నిజమైన నివాళి అని ఆయన అన్నారు. ఫిబ్రవరి 17న నిజామాబాద్ లో జరుగు రాష్ట్ర సంతాప సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు కందాల రంగయ్య, టి యు సి ఐ జిల్లా నాయకులు దేవరాబోయిన యాకయ్య, వీరన్న, వెంకన్న, బాలు, రాజు. తదితరులు పాల్గొనిన్నరు.

## వర్కింగ్ జర్నలిస్టులకు
# ఇండ్లు నిర్మించాలి

**-ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన వర్కింగ్ జర్నలిస్టులు**



**కేసముద్రం, ఫిబ్రవరి 7, (తరంగాలు)**
కేసముద్రంలో వివిధ పత్రికలలో పనిచేస్తున్నటువంటి వర్కింగ్ జర్నలిస్టులను ఆదుకోవాలని వారికి ఇళ్ల స్థలాలు కేటాయించి ఇండ్లు నిర్మించాలని కేసముద్రం వర్కింగ్ జర్నలిస్టులు ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. నిత్యం ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ వృత్తినిబద్ధతతో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులను ఆదుకోవాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో వర్కింగ్ జర్నలిస్టులకు అనేక హామీలను ఇచ్చి అట్టి ప్రభుత్వం వారిని నట్టేట ముంచిందని, ఈ ప్రభుత్వమైనా ప్రజాపాలల్లో వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇండ్లు నిర్మించాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో గాజుల రవి, మంద విక్రమ్,మిట్టగడుపుల మహేందర్, గంధసిరి యాకన్న, గంధం భరత్ తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుని పరామర్శించిన
# కాంగ్రెస్ నాయకులు



**చెన్నారావుపేట ఫిబ్రవరి 7 తరంగాలు:**
చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు మండ.నరేందర్ గౌడ్ ఇటీవల ప్రమాదశాత్తు తాటిచెట్టు పైనుండి జారిపడి తీవ్ర గాయాలతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.గురువారం క్షతగాత్రుడిని చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ నాయక్, ఉప్పరపల్లి గ్రామ అధ్యక్షులు వట్టె.తిరుపతి రెడ్డి చెన్నారావుపేట మండల కాంగ్రెస్ యువ నాయకులు వట్టె.శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు.

# మెసెంజర్ల సమస్యలు పరిష్కరించాలి

**-సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని**

**-వేం నరేందర్ రెడ్డి కి వినతిపత్రం అందచేసిన మెసెంజర్స్ యూనియన్ రాష్ట్ర భాద్యులు**

**కేసముద్రం, ఫిబ్రవరి 7, (తరంగాలు)**
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మండల విద్యా వనరుల కేంద్రం (ఎమ్మార్సీ) కార్యాలయాల్లో పనిచేస్తున్న మెసెంజర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని మెసెంజర్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ భిక్షపతి రాష్ట్ర భాద్యులు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్



రెడ్డి,ని సొంత గ్రామం అర్వనపల్లి ఇంటి వద్ద కలిసి వినతి పత్రం అందచేయడం జరిగింది. మెసెంజర్లు ఎదుర్కొంటున్న సమస్యలైన సర్వీస్ ను రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. గత 20 సంవత్సరాలుగా ఎమ్మార్సీ లో పని చేస్తూ..చాలీచాలని జీతాలతో కాలం వెళ్ళదిస్తున్న మెసెంజర్లకు వేతన సవరణ లో న్యాయం చేయాలని సీఎం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.ఈ మేరకు వేం నరేందర్ రెడ్డి, మాట్లాడుతూ మెసెంజర్ల రాష్ట్ర వ్యాప్తంగా 467 మంది తక్కువ సంఖ్యలో ఉన్నందున వారి సర్వీస్ ను గుర్తిస్తామని అన్నారు.అదేవిధంగా వారి సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించెందుకు కృషి చేస్తానని, రెగ్యులరైజ్ చేయుటకు సీఎం కి విన్నవిస్తామని హామీ ఇచ్చారని భిక్షపతి తెలియచేసారు.

## సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్,ఫిబ్రవరి 7 తరంగాలు:** బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాచుపల్లి వాసులు కేసి రెడ్డి బల్ రెడ్డి గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేదు అని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,50,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 2,50,000/- (రెండు లక్షల యాభై వేల రూపాయలు ) సీఎంఆర్ఎఫ్- ఎల్ఓసి మంజూరి పత్రాలను కేసి రెడ్డి రామ్ గోపాల్ రెడ్డి కు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎంసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, అంజాద్, పద్మ రావు, మోహన్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొంగుల నవీన్ పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా అవసరం

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద-టీఎస్ జేయు ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా పత్రాలు అందజేత**



**హైదరాబాద్,ఫిబ్రవరి 7 తరంగాలు:** టీ.ఎస్.జే.యు రాష్ట్ర అధ్యక్షుడు నారగోని పురుషోత్తం గౌడ్ ఆధ్వర్యంలో వరంగల్ టీఎస్ జేయు యూనియన్ సభ్యులందరికీ ఐదు లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని అందజేశారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో దీనికి సంబంధించిన బీమా పత్రాలను జిల్లా కలెక్టర్ సత్య శారదా చేతుల మీదుగా సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారు. ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. టీఎస్ జెయు ఆధ్వర్యంలో జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించడం నిజంగా అభినందించదగ్గ విషయం అని అన్నారు. కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం గౌడ్ నారగోని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, సహాయ కార్యదర్శి రావుల నరేష్, జిల్లా అధ్యక్షులు కందికొండ మోహన్, ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి, ఉపాధ్యక్షులు లింగబత్తిని కృష్ణ, కందికొండ గంగరాజు, ఈద శ్రీనాథ్, బత్తుల సత్యం, వల్లెపు భాగ్యరాజ్ సభ్యులు కౌడగాని మోహన్ రావు, నీరుటి శ్రీహరి, అడుప అశోక్, మంతెన సురేష్, అవినాష్, బొక్క రాజు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ లీడర్ కుటుంబానికి మంత్రి చేయూత

**రూ.లక్ష ఆర్థిక సాయం అందించిన మంత్రి వెంకట్ రెడ్డి**



**మోత్కూర్,ఫిబ్రవరి 7 తరంగాలు:** యూత్ కాంగ్రెస్ లీడర్ కుటుంబానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేయూతనిచ్చి అండగా నిలిచారు. యూత్ కాంగ్రెస్ యాదాద్రి జిల్లా మాజీ కార్యదర్శి కారుపోతుల వెంకన్న గౌడ్ తండ్రి యాకయ్య ఇటీవల మృతి చెందారు. మంత్రి వెంకట్ రెడ్డి శుక్రవారం వెంకట్ ను ఫోన్ లో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, తాను అన్ని విధాల అండగా ఉంటానని, త్వరలో వచ్చి కలుస్తానన్నారు. డీసీసీ యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షుడు ఫైళ్ల సోమిరెడ్డి మంత్రి వెంకట్ రెడ్డి పంపిన రూ.లక్ష ఆర్థిక సాయాన్ని వెంకట్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా డీసీసీ ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త ఎగమాటి రాంరెడ్డి తో పాటు కాంగ్రెస్ లీడర్లు యాకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ఎండి.సమీర్, లీడర్లు ఫైళ్ల నర్సిరెడ్డి, తండ సత్తయ్య, జినుకల కనకయ్య, కేమిడి సైదులు, మెంట నగేష్, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు మెంట సురేష్, బుషిపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలో చదువు చాలా ముఖ్యం.






**-చదువుకునే సమయంలో చెడు ఆలోచనలకు తావివ్వద్దు.**
**-గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు**
**-ధైర్యంగా ఫిర్యాదు చేయాలి .**
**-మహబూబాద్ షీ టీం అవగాహన సదస్సు**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 07 (తరంగాలు)** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానుసారం మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మహబూబాబాద్ నందు షీ టీం, భరోసా, మరియు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలపై గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై సునంద మాట్లాడుతూ బాలికల భద్రత, షీ టీం లక్ష్యం అని తెలిపారు. కళాశాలలో కానీ, బయట కానీ, ఎక్కడైనా ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసిన, వేధించి ఇబ్బంది కలిగించిన, లేదా ఇబ్బందికరంగా మాట్లాడిన, తమకు ఫిర్యాదు చేయాలని, విద్యార్థినిలు చిన్న విషయాలకు ఆవేదనలకు గురికాకూడదని, మంచి ఆలోచనలతో చదువుకోవాలని సూచించారు. మహిళలపై కానీ, విద్యార్థినిలపై కానీ వేధింపులు జరిగినట్లయితే మా షీ టీం వాట్సాప్ నెంబర్ 8712656935 నాకు సమాచారం అందించాలని తెలిపినారు.మహిళలు, విద్యార్థినిలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి బెదిరింపులకు భయపడవద్దని అవగాహన కల్పించారు. ప్రయాణాలలో మహిళలు మరియు విద్యార్థినిలు అందరూ తప్పనిసరిగా(టి సేఫ్) ట్రావెల్ షేఫ్ యాప్ ని ఉపయోగించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, ఇట్టి యాప్ ని ఉపయోగించడం వలన ప్రయాణం సురక్షితంగా ఉంటుందని, ప్రయాణంలో పోలీసు సహాయం తప్పక ఉంటుందని వివరించారు.సమాజంలో మహిళలు మరియు బాలికలు తెలిసిన వారితోనే ఎక్కువ వేధింపులకు గురవుతున్నారని, అలాంటప్పుడు జాగ్రత్త పడాలి తప్ప అధైర్య పడవద్దు అని, వేధింపులకు పాల్పడిన వారి వివరాలతో షీ టీం ని సంప్రదించి ఫిర్యాదు చేస్తే అట్టి వారి ఆట కట్టించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఫిర్యాది వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సూచించారు తమ వ్యక్తిగత సమాచారం గానీ కుటుంబ సభ్యుల సమాచారం గానీ, సామాజిక మాధ్యమాలలో పెట్టకూడదని, వ్యక్తిగత ఫోటోలు డిపిలు పెట్టుకోవద్దు అని చెప్పారు.తమ వ్యక్తిగత సమాచారం బ్యాంకు వివరములు ఏటీఎం పిన్ నెంబర్లు సోషల్ మీడియాలో బహిర్గతం చేయవద్దని సూచించారు మొబైల్ యాప్ లలో వచ్చినటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చేసి సైబర్ నేరాల బారిన పడకూడదని సూచించారు. ఒకవేళ సైబర్ నేరాల బారిన పడిన అధైర్య పడకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్1930 ఫిర్యాదు చేయాలని సూచించారు.ఉమెన్ పి ఎస్ ఎస్ ఐ ఆనందం విద్యార్థినిలపై ఆకతాయిలో ఇబ్బందులకు గురి చేసిన అసాంఘిక చర్యలకు పాల్పడితే పోలీసు వ్యవస్థ చూస్తూ ఊరుకోదని అట్టి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.ముఖ్యంగా మైనర్లు డ్రైవింగ్ చేయకూడదని,రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్ గురించి వివరించారు.అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని సూచించారు.యాంటీ వుమెన్ ట్రాఫికింగ్ గురించి ఉమెన్ పీసీ సుప్రజ వివరించారు.భరోసా విధులు, మరియు పనితీరు ఫోక్సో చట్టాల గురించి మరియు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల గురించి భరోసా సపోర్ట్ పర్సన్ జయశ్రీ వివరించారు.ఈ అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి సదానందం . అధ్యాపక సిబ్బంది, షీ టీం సిబ్బంది అరుణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు రూ.2.5 కోట్ల నిధులు మంజూరు చేసిన వేం నరేందర్ రెడ్డి





**కేసముద్రం, ఫిబ్రవరి 7, ( తరంగాలు)** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో విలేజ్ కేసముద్రం అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి 2.5 కోట్ల రూపాయలను మంజూరు చేశారు.ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షులు పోలేపల్లి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని అర్పనపల్లి గ్రామంలో తన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంకపల్లి నారాయణరెడ్డి, వేముల శ్రీనివాస్ రెడ్డి,కనుకుల రాంబాబు మరియు గ్రామ పెద్దలు పోలపల్లి చెన్నారెడ్డి,సట్ల నరసయ్య, కొప్పుల వెంకట్ రెడ్డి,కదిరే చక్రపాణి,బుర్ర నాగిరెడ్డి,పోలేపల్లి యాకూబ్ రెడ్డి, కొలిపాక బాబు, కమటం సురేందర్,పోలపల్లి సంజీవరెడ్డి, కాటం రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేమునూర్ ఉర్సు ( దర్గా) ఉత్సవాలు





**-వేమునూరు ఉర్సు (దర్గా) ఉత్సవాల వేడుకల్లో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ దంపతులు...**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 07 (తరంగాలు)** మహబూబాబాద్ మండలలోని వేమునూర్ గ్రామంలో నూతన హజ్రత్ సయ్యద్ అలీ మీరాతర్ దర్గా హజ్రత్ సయ్యద్ సైదుల్ బాబా ఉర్సు ఉత్సవాలలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ దంపతులు, డిసిసి అధ్యక్షులు జన్నా భరత్ చందర్ రెడ్డి.దర్గాలో ముతవల్లులు ప్రత్యేక నిర్వహించి దీపారాధన చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన వితరణ చేశారు.దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు

# అమీర్ అలీ ఫౌండేషన్
# టీమ్ సేవలు అభినందనీయం

-ఉపాధ్యాయులు షరిష్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలు పంపిణీ...
-ప్రతి ఒక్కరూ సమాజ సేవ చేయడానికి ముందుకు రావాలి...



**మిర్యాలగూడ,ఫిబ్రవరి 7 తరంగాలు:** అనుముల మండలం మధారిగూడేం గ్రామనికి చెందిన హౌస్ పెయింటర్ అమీర్అలీ వారి టీమ్ తో కలిసి గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న నిస్సహాయులకు వృద్ధులకు ఫౌండేషన్ సభ్యులు మరియు మిత్రులు శ్రేయోభిలాషుల సహకారంతో బియ్యం నిత్యావసర సరుకులు కూరగాయలు పంపిణీ చేయడం అభినందనీయం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు షరిఫ్ మాట్లాడుతూ,అమీర్ అలీ సేవలని నేను గత మూడు సంవత్సరాల నుండి గమనిస్తూన్నాననీ, హౌస్ పెయింటర్ గా తన పని చేసుకుంటూ మంచి టీమ్ తో నిస్సహాయులకు, నిరాశ్రయులైన వృద్ధులకు సహాయం చేస్తూ నేటి యువతకి మార్గదర్శకంగా ఉండటం అభినందనీయమనీ తెలియజేశారు. కేవలం తన వాట్సాప్ స్టేటస్ చూసి ఈ నిరుపేద కుటుంబం కోసం సహాయం అందించిన ప్రతి ఒక్కరు గొప్ప మనసున్న మారాజులే అమీర్అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి సేవకార్యక్రమంకు నా సహయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏడుకొండలు మాట్లాడుతూ, తాను సహాయం అందించడమే కాకుండా తన వాట్సాప్ స్టేటస్ ద్వారా సేవ మార్గంలో కొందరికి స్ఫూర్తినిస్తూ వాళ్ల పంపే వంద రూపాయలు అయినా నిస్సహాయ కుటుంబం కోసం అమూల్యమైనదిగా భావించి వారికి అందజేయడం జరుగుతుందనీ అన్నారు. అమీర్ అలీ మాట్లాడుతూ, నేడు నాకు ప్రత్యేకమైనది మధ్యాహ్నం పూట అనారోగ్యంతో బాధపడుతున్న ఒక కుటుంబంకి చేయూతగా చిరు సహాయం అందించాలనే సంకల్పంతో వాట్సాప్ స్టేటస్ పేట్టాననీ, కేవలం రేండు గంటల సమయంలో బియ్యం నిత్యావసర సరుకులు, కూరగాయలు నా మిత్రులు శ్రేయోభిలాషుల సహకారంతో సేకరించి అందుబాటులో ఉన్న మిత్రుల ద్వారా మరియు నాకు విద్యార్థి దశలో చదువు చేప్పి విద్యా బుద్దులు నేర్పించిన మా క్లాస్ టీచర్ షరిఫ్ చేతులమీదుగా ఆనిరుపేద కుటుంబానికి అందిచటం జరిగింది. ఈ కార్యక్రమం లో గౌస్ బాబ, క్రీష్ణ, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఝరాసంగం లో ఘనంగా పాత పంటల జాతర





**జహీరాబాద్,ఫిబ్రవరి 7 తరంగాలు:** 25వ పాత పంటల జాతరలో భాగంగా గురువారం ఝరాసంగం మండల కేంద్రం లోని ఝరాసంగం గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఉదయం 11.30ని.లకు గ్రామ పెద్దలు, స్కూల్ టీచర్లు, స్కూల్ పిల్లలు కలిసి ఊరేగింపుగా వచ్చి బండ్లకు పూజలు చేసి జాతరను ప్రారంభించినారు. జాతరలో భాగంగా ఆటపాటలతో, విత్తనాలతో అలంకరించిన బండ్ల ఊరేగింపును గ్రామంలోని వీధి వీధి యందు కొనసాగింది. ఈ జాతరలో గ్రామానికి చెందిన చిన్న, పెద్ద అందరు కలిసి జాతరలో పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో డిడియస్ సూపర్ వైజర్ పూలమ్మ మాట్లాడుతూ డిడియస్ సంఘాలు సురువై 40 సంవత్సరాలు అవుతుంది. గత 25 సంవత్సరాలుగా పాత పంటల జాతర చేస్తున్నాము. మన తిండి, మన ఆరోగ్యం, మన భూములు, మన పశువులు మంచిగా ఉండాలి అనే ఉద్దేశంతో ఈ జాతర్లు చేస్తున్నాము. 2023వ సంవత్సరంను చిరుధాన్యాల సంవత్సరాముగా ప్రభుత్వం ప్రకటించింది. మన భూముల్లో చిరుధాన్యాల పంటలైనటువంటి కొర్రలు, సజ్జలు, తైదలు, జొన్నలు, ఇటువంటివి పెట్టుకోవడం వల్ల బి.పి, షుగర్, గుండె జబ్బుల నుండి మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. సర్కార్ ఎరువులు వాడడం వలన భూములు బలం కోల్పోతున్నాయి. అందువల్ల మన భూముల్లో పెంట ఎరువులు, కషాయాలు వేసుకోని భూమిని, వాతావరణాన్ని కాపాడుకోవాలి అన్నారు రైతులు ఏ విధంగా పంటలు పండించుకోవాలి అనేది డిడియస్ కెవికె శాస్త్రవేత్తలు ట్రైనింగ్ ఇస్తారు. మట్టి పరీక్షలు చేయించుకోవాలి. విత్తనాలు కాపాడుకోవాలి. పెంట ఎరువులు, సేంద్రీయ ఎరువులు వేసి పంటలు పండించాలి. పశువుల గురించి ట్రైనింగ్ కూడా ఇస్తాము, డిడియస్-కెవికె యందు పశువుల డాక్టర్ కూడా అందుబాటులో ఉంటారు అన్నారు. గ్రామ రైతు నర్సిములు మాట్లాడుతూ చిరుధాన్యాలు తగ్గిపోతున్నాయి, పత్తి పంట ఎక్కువగా పెడుతున్నారు. చిరుధాన్యాలు పెడితే ధర తక్కువగా ఉన్నది. ప్రభుత్వం చిరుధాన్యాల పంటలకు సబ్సిడి కేటాయించాలి. చిరుధాన్యాల ధరలు పెంచాలి అన్నారు..ఈ కార్యక్రమంలో జాతర కోఆర్డినేటర్లు వినయ్ కుమార్, మంజుల, గ్రామ సూపర్వైజర్ జనరల్ నర్సమ్మ, డిడియస్ సిబ్బంది ఎస్ నర్సిములు విజయలక్ష్మి, పూలమ్మ, అనురాధ, అల్గోల్ నర్సమ్మ, చిన్న నర్సమ్మ, చంద్రమ్మ, శ్రీలయ, ప్రహ్లాద్,, బాలయ్య, సంపత్, డిడియస్ కెవికె పంటల యాజమాన్య శాస్త్రవేత్త రమేష్ మరియు స్కూల్ టీచర్లు, స్కూల్ పిల్లలు, గ్రామస్తులు డిడియస్ మహిళా సంఘాలు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణపై అవగాహన



**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 7 తరంగాలు:** రాజన్న సిరిసిల్ల జిల్లా,ఎల్లారెడ్డి పేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ నులిపురుగుల నివారణ పై శుక్రవారం మండల వైద్యాధికారిని డాక్టర్ సారియా అంజుం ఆధ్వర్యంలో వైద్య సిబ్బందికి, అంగన్వాడి టీచర్ల, ఉపాధ్యాయులకు జాతీయ నులిపురుగుల నివారణ పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సారియా అంజుం మాట్లాడుతూ 1 నుండి 19 సంవత్సరాల వయసు గల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ ద్వారా నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ నెల 10న విద్యార్థులందరికి ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ చేయాలన్నారు. 17న మాప్ ఆప్ కార్యక్రమం ద్వారా మిగిలిపోయిన విద్యార్థులకు మాత్రల పంపిణీ చేయాలన్నారు. ఈ నెల 9న అన్ని వాట్సాప్ గ్రూప్ ల ద్వారా ప్రత్యక్షంగా విద్యార్థుల ద్వారా పోషకులకు సమాచారం చేరవేయాలన్నారు. నులి పురుగుల మాత్రలు అందించడానికి ప్రధానోపాధ్యాయులకు కొన్ని సూచనలు ఇవ్వాలన్నారు. 1 నుండి 2 సంవత్సరముల పిల్లలకు సగం మాత్ర, 2 నుండి 3 సంవత్సరముల పిల్లలకు పూర్తి మాత్ర చెంచలో పొడిచేసి నీళ్లలో కలిపి అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ త్రాగించలన్నారు. 3 నుండి 19 సంవత్సరముల పిల్లలకు మాత్ర నమిలి చప్పరించిన తరువాత నీరు త్రాగించలన్నారు. ఆల్బెండజోల్ మాత్ర ఆహారము తీసుకున్న తరువాతనే ఇవ్వాలన్నారు. మాత్ర ఇంటిదగ్గర వేసుకునుటకు ఇవ్వకూడదని, ఖాళీ కడుపుతో ఉన్నవారికి ఇవ్వకూడదన్నారు. పాఠశాలలు, కాలేజీలలో పిల్లలకు సంబంధిత ఉపాధ్యాయులు మాత్రలు మింగించవలెనన్నారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అంగన్వాడి టీచర్ మాత్రమే మాత్రలు మింగించాలని డాక్టర్ సారియా అంజుం తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పిహెచ్ఎన్ రజని, సూపర్వైజర్లు పద్మ, పద్మజ లు పాల్గొన్నారు.

## నూతన వదు వరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు..



**వరంగల్ జిల్లా:ఫిబ్రవరి 7 తరంగాలు:** నూతన వదు వరులను అక్కల్ చెడ గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆశీర్వదించారు. అక్కల్ చెడ గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు బోనగిరి రాజు -మహి ల వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరైన కాంగ్రెస్ నాయకులు నూతన వదు వరులని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశెరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ ,లావుద్యా వెంకన్న, బోనగిరి సారయ్య,ముత్యం భద్రయ్య,భూక్య సురేష్ ,కక్కేర్ల మధు,షేక్ కయాజ్ ,ఒంటరి అశోక్, తేజవత్ శివ,బాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ డిమాండ్లు పార్లమెంట్లో అమలు చేయాలని కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి ని కలిసిన బీసీ నేతలు



**ఫిబ్రవరి 7 తరంగాలు:** ఢిల్లీ పార్లమెంట్ జాతీయస్థాయిలో ఓబీసీలకు పార్లమెంట్లో బిల్లు పెట్టి చట్టసభల రిజర్వేషన్ కల్పించాల్సిందిగా డిమాండ్ చేస్తున్న బీసీ సంఘాలు నేడు పార్లమెంట్లో కేంద్ర మంత్రి శ్రీ జి కిషన్ రెడ్డి ని కలిసి చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు జన గణనలో కులగణన బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ రిజర్వేషన్లు బీసీ డిమాండ్లు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలయేలా చూడాలని కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు అందజేసిన వారిలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ వ్యవహారాల ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్ ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బోన్ దుర్గా నరేష్ యాదవ్ రాజు మణికంఠ పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారులి

## సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే సహకారం...




**వరంగల్ జిల్లా :ఫిబ్రవరి 7 తరంగాలు:** కల్ నాయక్ తండా గ్రామానికి సీసీ రోడ్ల నిర్మాణం త్వరలోనే చేపడతామని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హామీ ఇచ్చారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. చెన్నారావుపేట మండలం కల్ నాయక్ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఈ రోజు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని తన స్వగృహంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి ని కల్ నాయక్ తండా గ్రామ కాంగ్రెస్ నాయకులు సీసీ రోడ్లని మంజూరు చేయాలని కోరగా ఎమ్మెల్యే దొంతి సానుకులంగా స్పందించారు. త్వరలోనే మీ గ్రామనికి సీసీ రోడ్లని మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గోవింద్ నాయక్ తిరుపతి నాయక్ నర్సింహ భద్రు రాములు భద్రు తదితరులు పాల్గొన్నారు .

## రాందేవ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మెడ, నడుము, వెన్నుముక నొప్పితో బాధపడుతున్న వారికి ఉచిత వైద్య శిబిరం...

**కూకట్పల్లి,ఫిబ్రవరి 7 తరంగాలు:** మెడ, నడుము, వెన్నుముక నొప్పితో బాధపడుతున్న వారికి కూకట్పల్లి మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు కూకట్పల్లి లోని రాందేవ్ ఆస్పత్రి వారు శుభవార్త తెలియజేస్తున్నారు. ఈ ఆదివారం ఉదయం 9 గంటల నుండి రెండు గంటల వరకు, జంట నగరాలలో నడుము, మరియు వెన్నుముక సమస్యల నిపుణులైన ప్రముఖులు డాక్టర్ హిమాన్ను ఆర్ ప్రసాద్ చే రాందేవరావు హాస్పిటల్ నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతుంది. ఈ క్యాంపు నందు డాక్టర్ ను సంప్రదించి ఎక్స్రే మరియు బిఎండి, న్యూరోపతి టెస్ట్, సి బి పి, ఈ ఎస్ ఆర్, సి ఆర్ పి, ఎస్ ఆర్. యూరిక్, ఆసిడ్, ఎస్ ఆర్ ఆర్ ఐ టి బి12 డి, ఆర్ ఏ ఫ్యాక్టర్ డాక్టర్ సలహా మేరకు ఉచితంగా చికిత్స చేయబడును. డాక్టర్ సలహా మేరకు సిటీ స్కాన్ 2000, ఎమ్మార్పీ స్కాన్ 2000కు చేయబడును. ఈ సదవకాశాన్ని వెన్నుముక సమస్యలతో బాధపడుతున్న వారందరూ వినియోగించుకోవాల్సింది గా కోరుతూ ఉచిత శిబిరం నందు అనుభవజ్ఞులైన ఫిజియోథెరఫీ డాక్టర్ పవన్ తో ఫిజియోథెరపీ చికిత్స చేయబడునని రాందేవ్ ఆసుపత్రి సీఈవో డాక్టర్ ఎన్ యోబు తెలిపారు. బాధపడుతున్న వారికి చికిత్స కోసం రాందేవ్ రాందేవ్ రావు హాస్పిటల్ లోని డాక్టర్ హిమాన్ను ఆర్ ప్రసాద్ వైద్య పరీక్షలు చేస్తారని ఆయన తెలిపారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

## అంబేద్కర్ సంఘ యువనాయకుడు ఖమ్మం పల్లి గ్రామానికి చెందిన మంతిని సంతోష్ వివాహానికి హాజరైన దళిత సంఘాల నాయకులు





**ఫిబ్రవరి 7 తరంగాలు: గోదావరిఖని న్యూస్**
ఈరోజుమంతిని సారయ్య సమ్మక్క కుమారుడు మంతిని సంతోష్ వివాహం మహోత్సవం ఘనంగా జరిగినది ఈరోజు స్థానిక ఖమ్మం పల్లి గ్రామానికి చెందిన మంత్రిని సంతోష్ మానస దేవులాడ గ్రామానికి చెందిన అమ్మాయితో ఈరోజు వివాహం ఘనంగా జరిగినది ఈ యొక్క వివాహానికి పలువురు రాజకీయ నాయకులు దళిత సంఘాల నాయకులు అధిక సంఖ్యలో విచ్చేసి వారి నిండు నూరేళ్లు కలిసి సంతోషంగా జీవించాలని ఆశీర్వదించినారు

# విద్యార్థులు మానసికంగా కృంగిపోకుండా ఉన్నత శిఖరాలను చేరుకోవాలి.

-విద్యార్థిని ఆత్మహత్యలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలి.
-గురుకులాల్లో జరుగుతున్న ఆత్మహత్యలపై ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేయాలి.
-దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ గెడ్డం ఝాన్సీ.



**మహేశ్వరం,ఫిబ్రవరి 7 తరంగాలు:**
చదువుకునే విద్యార్థులు మానసికంగా కృంగిపోకుండా ఉన్నత శిఖరాలను చేరుకోవాలని దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ గెడ్డం ఝాన్సీ తెలిపారు. విద్యార్థిని ఆత్మహత్యలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి విద్యార్థులకు తగు న్యాయం చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబ్ నగర్ జిల్లా, బాలానగర్ మండల కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో కొమ్ము ఆరాధ్య గురువారం చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడంతో విషయం తెలుసుకున్న దళిత స్త్రీ శక్తి జాతీయ కన్వీనర్ గడ్డం ఝాన్సీ డిఎస్ఎస్ కో-ఆర్డినేటర్లతో కలిసి ఆమె విద్యార్థులను, అధ్యాపకులను, మృతురాలి తల్లిదండ్రులతో కలిసి విద్యార్థిని ఆత్మహత్యకు గల కారణాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగి ఉన్నత చదువులను చదివి పాఠశాల తో పాటు తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆమె సూచించారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని ఆమె గుర్తు చేశారు. మృతురాలి తల్లి రజిత మాట్లాడుతూ మా బిడ్డకు ఎలాంటి సమస్యలు వత్తిడీలు లేవని ఉరివేసుకొని చనిపోయే అంత పిరికిది కాదని తెలిపినట్లు ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరితోని మంచిగా ఉండేదని, తమ పిల్లల వలె చూసుకుంటామని ఉపాధ్యాయులు చెప్పినట్లు ఆమె వివరించారు. 10వ తరగతి విద్యార్థిని పై ఆత్మహత్యకు గల కారణాలను వెతికి నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయికి, జిల్లా ఎస్పీ జానకి లకు ఆమె విజ్ఞప్తి చేశారు. గురుకులాల్లో రోజురోజుకు పెరుగుతున్న ఆత్మహత్యలపై తెలంగాణ ప్రభుత్వం ఒక ప్రత్యేక కమిషన్ ను నియమించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రమాబాయి జీవితం వెలకట్టలేనిది.

గద్దర్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీఎల్ యాదగిరి.



**మహేశ్వరం, ఫిబ్రవరి 7 తరంగాలు:**
మాత రమాబాయి త్యాగం వెలకట్టలేనిదని గద్దర్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిఎల్ యాదగిరి అన్నారు. శుక్రవారం రమాబాయి 127 వ జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. గద్దర్ అభిమాన సంఘం, అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ, అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బహుజన బిడ్డల బతుకుల కోసం తన బిడ్డలను త్యాగం చేసిన గొప్ప త్యాగమూర్తి మాత రమాబాయి అంబేద్కర్ అని ఆయన కొనియాడారు. తన బిడ్డల యొక్క ప్రాణాలను ఫణంగా పెట్టి భారత దేశంలోని కోట్లాదిమంది జీవితాల్లో వెలుగులు నింపిన త్యాగమూర్తి అని ఆయన అన్నారు. అంబేద్కర్ చదువుకునే రోజుల్లో రమాబాయి అంబేద్కర్ ఒక పూట భోజనం చేసి డబ్బులను కూడా పెట్టి అంబేద్కర్ కు ఎంతగానో సహకరించిందని ఆయన గుర్తు చేశారు. ఆమె అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు నాగయ్య, రాజయ్య, బాలరాజు, పరమేష్, సురేష్, మూర్తి, అక్షయ, రాజు తదితరులు పాల్గొన్నారు.


## ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం



**ఫిబ్రవరి 7 తరంగాలు: దమ్మపేట/**
ఉపాధి హామీ కూలీ లా సమస్యలు పరిష్కరించాలని కూలిలందరికి 12 వేల జీవన భృతి వెంటనే అమలు చేయాలని కోరుతూ అఖిల భారత ప్రగతిశీల జిల్లా కార్యదర్శి అమర్లపూడి రాము కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కు మెమోరాణం అందచేశారుఉపాధి హామీ పనులు జిల్లాలో ప్రారంభమవుతున్న నేపద్యం లో ఉపాధి హామీ కూలీలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఉపాధి పనులకు వచ్చేవారు ఎక్కువగా వ్యవసాయ కార్మికులే నని ఎండాకాలంలో వ్యవసాయ పనులు లేనందున, పనులు దొరకనందున పేద ప్రజలు ఉపాధి హామీని నమ్ముకుని జీవిస్తున్నారు అయితే పని ప్రదేశాలలో మంచినీరు, నీడ,మెడికల్ కిట్లు, పనికి అవసరమైన పనిముట్లు తదితర కనీస సౌకర్యాలు ప్రభుత్వం కల్పించ లేనందున తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారనీ అఖిల భారత ప్రభుత్వ వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము అన్నారు అంతేకాకుండా పార, గడ్డపార, తట్టలు తదితర పనిముట్లు లేక ఇబ్బందులు పడుతున్నారని మరి కొంతమంది 100 రోజులు పూర్తి చేసుకొని మిగతా రోజులు ఏ పనులకు వెళ్లాలో అర్థం కాక ఆందోళనకు గురవుతున్నారు కనుక ప్రభుత్వం సంవత్సరానికి 200 రోజులు పనీ దినాలు కల్పించలని రోజు కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి 600 రూపాయలు చెల్లించాలని,ఉపాధి పనులకు కేటాయించిన నిధులను ఉపాధి పనులకే ఖర్చు చేయాలని,వారం వారం కూలి డబ్బులు చెల్లించాలని, అలాగే పాత బకాయిలను కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి లక్ష్మణ్, జిల్లా నాయకులు బొర్రా వెంకన్న, దాసరి సాయి, శాస్త్ర బోయిన వెంకటేశ్వరరావు, తెల్లం రాజులు, తదితరులు పాల్గొన్నారు

## నేడు జరిగే విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయండి.

బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు టి. యాదీష్.



**మహేశ్వరం, ఫిబ్రవరి 7 తరంగాలు:**
నేడు బిజెపి పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశాన్ని సీనియర్ బిజెపి పార్టీ నాయకుడు కుండె వెంకటేష్ ఫామ్ హౌస్ లో నిర్వహించడం జరుగుతుందని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు టి. యాదీష్ తెలిపారు. నేడు ఉదయం 10 గంటలకు జరిగే సమావేశంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, మాజీ ఉపసర్పంచులు, మాజీ వార్డు మెంబర్లు, బూతు అధ్యక్షులు పాల్గొని పార్టీ సంస్థాగత విషయాలు, స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ వ్యూహం, బూత్ అద్యక్షుల సన్మాన కార్యక్రమం తదితర విషయాలపై సుదీర్ఘంగా మాట్లాడడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు విచ్చేసి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రమా భాయి అంబేద్కర్ జయంతి వేడుకలు



**లక్షెట్టిపేట,ఫిబ్రవరి 7 తరంగాలు:**
అంబేద్కర్ మండల యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మాతా రమా భాయి అంబేద్కర్ 127 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా లక్షెట్టిపేట పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి వందనం చేశారు.అనంతరం సంఘం అధ్యక్షుడు ముల్కల రాందాస్ మాట్లాడుతూ...భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సతీమణి రామా భాయి అంబేద్కర్ జీవితం ప్రతి మహిళకు ఆదర్శమన్నారు.తన నలుగురు పిల్లలను పోగొట్టుకుని నేడు బహుజన సమాజానికి హక్కులు,అధికారాలు అందించిన అంబేద్కర్ వ్యక్తిత్వ వికాసంలో రామా భాయి పాత్ర మరువలేనిదన్నారు.

## కందుకూరులో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం.



**మహేశ్వరం, ఫిబ్రవరి 7 తరంగాలు:**
కందుకూరు మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సౌదపు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ అమలుకై కేబినెట్ తీర్మానం చేసి బీసీల కుల గణన 42 శాతం నిర్ధారించినందుకు కృతజ్ఞతగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేని సాహసోపేత నిర్ణయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీసుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణనపై నిర్లక్ష్యం చేశాయని ఆయన ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మండల కో-ఆర్డినేటర్ అఫ్జల్ బేగ్, కందుకూరు గ్రామ శాఖ అధ్యక్షుడు గాదె కుమార్, సీనియర్ నాయకులు వరికుప్పల బాబు, బుక్క పాండురంగారెడ్డి, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు ప్రభు, శ్రీనివాస్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, ప్రశాంత్, మహేందర్, శ్రీకాంత్, ప్రవీణ్, సల్మాన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్థంభ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 7 తరంగాలు:**
దమ్మపేట మండలం పట్వారిగూడెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి సహిత కాశీవిశ్వేశ్వర స్వామి వారు, మరియు వేదమాత శ్రీ గాయత్రి అమ్మవారు, సృష్టికర్త విరాట్ విశ్వకర్మ భగవానుడు,నవగ్రహ, సుబ్రహ్మణ్య, దుర్గాదేవి, ధ్వజస్థంభ ప్రతిష్ట మహోత్సవంలో బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే ,తెలంగాణ రాష్ట్ర మాజీ ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్బంగా ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మార్గాని శ్రీనివాసరావు,చల్లా రమేష్ , తదితరులు పాల్గొన్నారు

## జాతీయ ఎస్టీ కమిషన్ మెంబెర్ జాటోత్ హుస్సేన్ నాయక్ ని కలిసిన బీజేపీ బీజేఎంసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు మరియు టీమ్.

**ఫిబ్రవరి 7 తరంగాలు:**
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబాబూబాద్, ములుగు మరియు వరంగల్ జిల్లాలకు సంబంధించి ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న ప్రధాన సమస్యలు పక్కా ఇల్లు, మంచినీటి సదుపాయం, సీసీ రోడ్లు, అంగన్వాడీ స్కూళ్లు, పోడు భూములకు పట్టాలు పలు సమస్యల మీద బీజేపీ బీజేఎంసీ తరపున మెమోరాండం ఇవ్వడం జరిగింది. బీజేపీ బీజేఎంసీ ఆధ్వర్యంలో కార్మిక సమస్యలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లే విధంగా కృషి చేయాలని హుస్సేన్ నాయక్, తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బీజేఎంసీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పలగాని శ్రీనివాసరావు గౌడ్, పుట్టబంతి హరిబాబు, బానోత్ శ్రీను నాయక్, కొట్టే కృష్ణ, ఈదుల్ల రవి, పొణక రామదాస్, పూనెం సూరయ్య, సమ్మక్క, రాజులపాటి ఐలయ్య,



ధనసరి సారమ్మ, 50 మంది తదితరులు పాల్గొన్నారు. మద్దిశెట్టి సామేలు,బీజేపి భారతీయ జనతా మజ్దూర్ సెల్ (బీజేఎంసీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు.

# బిజినెస్

## లోన్లు తీసుకున్న వారికి గుడ్‌న్యూస్.. వడ్డీరేట్లు తగ్గించిన ఆర్బీఐ




ఆర్బీఐ శుభవార్త తెలిపింది. కీలక వడ్డీ రేట్లను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. వడ్డీరేట్లను సవరించడంతో లోన్లు తీసుకున్న వారికి ఉపశమనం కలగనుంది. ఈ మేరకు ఆర్బీఐ ఓ ప్రకటన విడుదల చేసింది. వడ్డీ రేట్లు తగ్గడంతో దేశంలోని కోట్లాది మంది గృహ రుణ కొనుగోలుదారులకు భారీ ఊరట లభించనుంది. ఈ మేరకు రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక ప్రకటన చేశారు.

**సామాన్య ప్రజలకు ఊరట..**

రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించినట్లు సంజయ్ మల్హోత్రా తెలిపారు. 6.50 శాతం ఉన్న రెపో రేటును 6.25 శాతానికి తగ్గించామన్నారు. ఆర్‌బీఐ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు స్వీకరించిన తర్వాత జరిగిన తొలి సమావేశంలోనే వడ్డీ రేట్లను తగ్గించడం గమనార్హం. గడిచిన ఐదేళ్లలో తొలిసారి రెపో రేటును తగ్గించడంతో సామాన్య ప్రజలకు ఊరట కలిగింది. మే 2023 తర్వాత నుంచి కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ యథాతథంగా ఉంచింది.

**రెపో రేట్ల తగ్గింపుపై సమర్థన**

లోన్లపై ఈఎంఐ తగ్గించాలనే డిమాండ్ ఎంతోకాలంగా ఉంది. ఆర్‌బీఐ ఎంపీసీపై కూడా చాలా ఒత్తిడి ఉంది. గత కొన్ని సమావేశాల్లో ఎంపీసీలోని కొందరు సభ్యులు రెపో రేట్ల తగ్గింపును సమర్థించారు. కానీ ఎక్కువ మంది సభ్యులు మాత్రం రెపో రేటును మార్చకుండా అలాగే ఉంచాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా వడ్డీ రేట్లు తగ్గించాలని ఆర్బీఐపై ఒత్తిడి పెంచింది. అయితే సంజయ్ మల్హోత్రా ఆర్‌బీఐ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత రెపో రేటులో సవరణలు చేస్తారని చాలామంది భావించినట్లుగానే ఈ నిర్ణయం తీసుకున్నారు.

## తగ్గేదేలే అంటున్న బంగారం



దేశంలో బంగారం ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. కొండెక్కుతున్న ధరలతో ఊహకు అందనంత వేగంగా సరికొత్త రికార్డులకు చేరుతోంది. అంతర్జాతీయంగా చోటుచేసుకుంటున్న పరిణామాలతోపాటు.. పెళ్లిళ్ల సీజన్ మొదలు కావడంతో బంగారం ధర శర వేగంతో దూసుకుపోతోంది. ధరలు ఎప్పటికప్పుడు రికార్డు స్థాయికి చేరుతున్నప్పటికీ.. బంగారం కొనుగోలు విషయంలో జనాలు ఏ మాత్రం తగ్గేదేలే అంటున్నారు. ఇటీవల రూ. 86 వేల పైకి చేరిన బంగారం ధర ఆ తర్వాత కూడా స్థిరంగా పెరుగుతూనే ఉంది. తాజాగా రూ. 87 వేలు దాటింది.

**తెలుగు రాష్ట్రాల్లో ఇవాల్టి ధరలు ..**

తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణంలో.. 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.87,400 వేలు ఉండగా.. 10 గ్రాముల 22 క్యారట్ల బంగారం ధర రూ.80 వేలుగా నమోదైంది. వెండి ధర ఐదు రోజుల తరువాత పెరిగింది. ఇవాళ కిలో వెండి రూ. 97,302 వద్ద కొనసాగుతోంది. పెళ్లిళ్లు, శుభకార్యాలు అనగానే ముందుగా గుర్తొచ్చేది బంగారమే. అంతగా మన సంస్కృతి, సంప్రదాయాలతో ముడిపడిపోయింది. అంతేకాదు.. పెట్టుబడికి పెట్టాలనుకునే వారికి పసిడి మంచి సాధనం. పసిడితో పాటు వెండికీ మంచి గిరాకీనే ఉంది. అందుకే వీటి ధరలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ఎంతో ముఖ్యం.

**కొనుగోలు దారుల ఆందోళన..**

బంగారం ధరలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో పసిడి ఆభరణాలు కొనుగోలు చేసే వారికి చుక్కలు కనిపిస్తున్నాయి. రోజురోజుకూ పెరుగుతున్న బంగారం ధర, నగలు కొనుగోలు చేసే వారికి ఆందోళన కలిగిస్తున్నాయి. బంగారం ధరలు గత వారం రోజులుగా భారీగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం బంగారం ధర ఆల్ టైం గరిష్ట స్థాయిని తాకింది. అంతేకాదు బంగారం ధర బడ్జెట్ అనంతరం మరింత భారీగా పెరిగింది. ప్రస్తుతం బంగారం ధర చరిత్రలో మొదటిసారిగా రూ. 87 వేలు దాటింది. ధరల పెరుగుదల ఇలానే కంటిన్యూ అయితే.. అతి త్వరలోనే లక్ష రూపాయలు దాటడం ఖాయంగా కనిపిస్తోందని నిపుణులు అంచనా

## ఎల్‌ఐసీ లాభాల్లో 17 శాతం వృద్ధి

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద జీవిత బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్‌ఐసీ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 17 శాతం వృద్ధితో రూ.11,056 కోట్ల నికర లాభాలు సాధించింది. ఈ ప్రభుత్వ రంగ సంస్థ 2023-24 ఇదే త్రైమాసికంలో రూ. 9,444 కోట్ల నికర లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.1,17,017 కోట్ల నికర ప్రీమియం వసూళ్లు చేయగా.. గడిచిన క్యూ3లో 8.6 శాతం తగ్గి రూ.1,06,891 కోట్లుగా చోటు చేసుకుంది. అయినప్పటికీ లాభాల్లో మెరుగైన వృద్ధిని కనబర్చడం విశేషం. గడిచిన డిసెంబర్ త్రైమాసికంలో




సంస్థ మొత్తం ఆదాయం రూ.2,01,994 కోట్లుగా నమోదయ్యింది. ఇంతక్రితం ఏడాది త్రైమాసికంలో రూ.2,12,447 కోట్ల ఆదాయం ఆర్జించింది. ఎల్‌ఐసీ మొత్తం ఆస్తుల విలువ 10.29 శాతం పెరిగి రూ.54,77,651 కోట్లకు చేరింది. 2024-25 డిసెంబర్‌తో ముగిసిన తొమ్మిది మాసాల కాలంలో ఎల్‌ఐసీ లాభాలు 8.27 శాతం పెరిగి రూ.29,138 కోట్లుగా నమోదయ్యింది.

## ఆడాల్సింది జట్టు కోసం, నీ కోసం కాదు.

**భారత స్టార్ బ్యాటర్‌పై గవాస్కర్ ఫైర్**

కేఎల్ రాహుల్ మరోసారి వార్తల్లో నిలిచాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి వన్డేలో అతను కేవలం 2 పరుగులు మాత్రమే చేశాడు. అప్పటి నుంచి ఈ ఆటగాడిపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. భారత మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ కూడా రాహుల్ పై ఇలాంటి ప్రశ్ననే లేవనెత్తారు. క్రికెట్ అనేది జట్టు ఆట అని, ఇక్కడ మీరు మీ కోసం ఆడాల్సిన అవసరం లేదంటూ గవాస్కర్ కేఎల్ రాహుల్‌కు సలహా ఇచ్చాడు. గవాస్కర్ ప్రకటనను బట్టి చూస్తే, కేఎల్ రాహుల్ జట్టు కోసం కాకుండా తన కోసమే బ్యాటింగ్ చేస్తున్నట్లు అనిపిస్తుంది. గవాస్కర్ ఏమన్నారో ఓసారి చూద్దాం..

**రాహుల్‌పై ప్రశ్నల వర్షం సంధించిన గవాస్కర్..**

రాహుల్ వచ్చిన వెంటనే డిఫెన్సివ్ క్రికెట్ ఆడటం ప్రారంభించాడని గవాస్కర్ కామెంట్రీ సందర్భంగా చెప్పుకొచ్చాడు. 'నువ్వు మరీ రక్షణాత్మకంగా



ఉండాల్సిన అవసరం లేదు.' ఇది జట్టు ఆట. నువ్వు అనవసరంగా షాట్ ఆడి అవుట్ అయ్యావు' అంటూ చెప్పుకొచ్చాడు. క్రీజులోకి వచ్చిన తర్వాత రాహుల్ చాలా సమయం తీసుకుంటున్నట్లు కనిపించింది. కానీ, 9వ బంతికి ఆదిల్ రషీద్ బౌలింగ్‌లో అతను ఔటయ్యాడు. రాహుల్ గిల్ తన సెంచరీ పూర్తి చేయాలని కోరుకున్నట్లు అనిపించింది. కానీ, ముందే రాహుల్ ఔటయ్యాడు. తరువాత గిల్ కూడా సెంచరీ సాధించలేకపోయాడు. 87 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద అతని వికెట్ కోల్పోయింది.

**కేఎల్ రాహుల్ స్థానంపైనా ప్రశ్నలు..**

నాగ్‌పూర్ వన్డేలో కేఎల్ రాహుల్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో స్థానం ఇవ్వడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. టీం ఇండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ, జట్టులో ప్రధాన వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్. కానీ, కెప్టెన్ రోహిత్, కోచ్ గంభీర్ రాహుల్‌ను వికెట్ కీపర్‌గా ఆడించారంటూ విమర్శలు గుప్పించారు. రాహుల్‌ను ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు పంపారు. అతను విఫలమయ్యాడు. రాహుల్ వైఫల్యం టీం ఇండియాపై పెద్దగా ప్రభావం చూపలేదు. భారత జట్టు ఇంగ్లాండ్‌ను 4 వికెట్ల తేడాతో ఓడించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 1-0తో ఆధిక్యంలో ఉంది. తదుపరి మ్యాచ్ ఆదివారం జరుగుతుంది.

# స్పోర్ట్స్

## రాత్రి మూవీ చూస్తుంటే కాల్ . కట్ చేస్తే - ప్రపంచ క్రికెట్‌లో రికార్డ్ ..!



రాత్రి తాపీగా మూవీ చూస్తూ ఎంజాయ్ చేస్తుంటే .. సడన్‌గా కెప్టెన్ నుండి కాల్ వచ్చింది.. ఇంకేముంది మరుసటి రోజు మధ్యాహ్నం మైదానంలో దిగి చెలరేగిపోయి ప్రపంచ క్రికెట్‌లో రికార్డు సాధించారు శ్రేయస్ అయ్యర్..! నాగ్‌పూర్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన తొలి వన్డేలో టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ సత్తాచాటారు. ఈ మ్యాచ్‌లో మెరుపు ఇన్నింగ్స్ ఆడిన శ్రేయస్ అయ్యర్ ఓ అరుదైన రికార్డును సొంతం చేసుకున్నారు. వన్డే క్రికెట్‌లో నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి 50 కంటే ఎక్కువ సగటు, 100 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో వెయ్యికి పైగా పరుగులు చేసిన తొలి ప్లేయర్ గా అయ్యర్ రికార్డులకెక్కి అదరగొట్టారు. నిజానికి ఈ మ్యాచ్ కు రిజర్వ్ బెంచీ మీద కూర్చోవాల్సిన అయ్యర్%ొా%. ముందు రోజు రాత్రి మూవీ చూస్తూ ఎంజాయ్ చేశాడు. కానీ కోహ్లీకి గాయమవ్వడంతో కెప్టెన్ కాల్ తో అలర్ట్ అయిన అతను మ్యాచ్ కు రెడీ అయ్యారు.

**మధ్యాహ్నం వేళ మైదానంలో**

ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ లో తొలి మ్యాచ్ కు అనూహ్యంగా జట్టులో చోటు దక్కించుకున్న శ్రేయస్ అయ్యర్ చెలరేగిపోయారు. రాత్రంతా మూవీ చూస్తూ ఎంజాయ్ చేద్దామనుకున్న అతను.. తర్వాతి రోజు మధ్యాహ్నం మైదానంలో అడుగుపెట్టి దుమ్మురేపారు. కేవలం 36 బంతుల్లోనే 59 పరుగులు చేశారు. ఫోర్లు, సిక్సర్లతో ఇంగ్లండ్ బౌలర్లను ఓ ఆటాడుకున్నారు. మ్యాచ్ లో సత్తాచాటిన శ్రేయస్ కు అసలు తుది జట్టులో చోటే దక్కేది కాదు. కానీ కోహ్లి మోకాలి వాపు కారణంగా శ్రేయస్ కు దొరికిన ఛాన్స్ ను అతను వంద శాతం సద్వినియోగం చేసుకున్నారు.

**ఫన్నీ కథ : అయ్యర్**

కెప్టెన్ రోహిత్ శర్మ అర్ధరాత్రి ఫోన్ కాల్ ద్వారా తాను ఆడుతున్నట్లు తనకు తెలిసిందని అయ్యర్ వెల్లడించారు. "కాబట్టి, ఫన్నీ కథ," అని అయ్యర్ అన్నారు. "నిన్న రాత్రి నేను సినిమా చూస్తున్నాను, నా రాత్రిని పొడిగించవచ్చని అనుకున్నాను, కానీ విరాట్ మోకాలి వాపు ఉన్నందున మీరు ఆడవచ్చని కెప్టెన్ నుండి నాకు కాల్ వచ్చింది. ఆపై నేను త్వరగా నా గదికి తిరిగి వెళ్లి, వెంటనే నిద్రపోయాను." అని వివరించారు.

## 6వ సెంచరీతో చెలరేగిన స్టీవ్ స్మిత్.. ఆ దిగ్గజాల రికార్డులు బ్రేక్

ఆస్ట్రేలియా కెప్టెన్ స్టీవ్ స్మిత్ మరోసారి సెంచరీతో చెలరేగాడు. లేటు వయసులో రికార్డులు బ్రేక్ చూస్తూ.. దిగ్గజాలకు బిగ్ షాక్ ఇస్తున్నాడు. గాలేలో జరుగుతున్న రెండో టెస్టులో స్మిత్ 191 బంతుల్లో సెంచరీ చేశాడు. స్మిత్ కెరీర్‌లో ఇది 36వ టెస్ట్ సెంచరీ. గాలెలో జరిగిన తొలి టెస్టులో స్మిత్ కూడా సెంచరీ సాధించాడు. అతను ఇన్నింగ్స్‌లో 141 పరుగులు చేశాడు. ఈ సెంచరీతో స్టీవ్ స్మిత్ అనేక కీలక మైలురాళ్లను సాధించాడు. టెస్టుల్లో సెంచరీలు సాధించిన వారిలో రాహుల్ ద్రవిడ్, జో రూట్‌లను సమం చేశాడు. ఈ ఇద్దరు దిగ్గజాలు టెస్టుల్లో 36 సెంచరీలు సాధించారు. ఇది మాత్రమే కాదు, స్మిత్ ఇప్పుడు అత్యధిక



అంతర్జాతీయ సెంచరీలు చేసిన రోహిత్‌ను సమం చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అతను 48 సెంచరీలు చేశాడు. ఇండియా-ఆస్ట్రేలియా సిరీస్‌కు ముందు స్టీవ్ స్మిత్ సెంచరీ కోసం ఆరాటపడ్డాడు. ఈ ఆటగాడు 12 టెస్టుల్లో ఒక్క సెంచరీ కూడా చేయలేదు. స్మిత్ సెంచరీ 32 వద్దే నిలిచిపోయింది. కానీ, భారత్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో అతను ఫామ్‌లోకి వచ్చాడు. అప్పటి నుంచి ఈ ఆటగాడు గత ఐదు టెస్ట్ మ్యాచ్‌లలో నాలుగు సెంచరీలు చేశాడు. ఈ ఆటగాడు 50 రోజుల్లో 32 నుంచి 36 టెస్ట్ సెంచరీలను చేరుకున్నాడు.

# అన్ని క్యారెక్టర్లకు న్యాయం చేస్తానంటున్న నాయిక



అక్కా ఫస్ట్ లుక్ చూశారా? దిస్ ఇయర్ పవర్ హ్యాజ్ న్యూ నేమ్ అక్కా అంటూ పవర్‌ఫుల్‌గా కీర్తీ సురేష్ కేరక్టర్‌ని రివీల్ చేశారు మేకర్స్. సౌత్ ఇండియాలో ఓ చోట జరిగే ఘటనల సమాహారంగా అక్కా సీరీస్ ని రూపొందిస్తోంది యష్ రాజ్ ఫిల్మ్స్.అక్కా కంటెంట్ గురించి హాట్ డిస్కషన్ జరిగినా, జరగకపోయినా కీర్తీ సురేష్ లుక్స్ గురించి మాత్రం అందరూ కాస్త గట్టిగానే మాట్లాడుకుంటున్నారు. ఎక్కడికక్కడా ఏ మాత్రం పొంతన లేకుండా రోల్స్ సెలక్ట్ చేసుకుంటూ చెలరేగిపోతున్నారన్నది కొందరి నుంచి వినిపిస్తున్న కామెంట్.మరికొందరు మాత్రం హాట్‌నెస్ ఓవర్‌లోడెడ్ అని అంటున్నారు. ఆ మాటకొస్తే మహేష్తో మ మ మహేశా సాంగ్ నుంచే హద్దులు దాటేశారన్నది మరికొందరు చెబుతున్న మాట. సర్కారు వారి పాటలో నటించడానికి ముందు కీర్తీ సురేష్ అంటే పక్కింటమ్మాయి ఇమేజ్ మాత్రమే ఉండేది.కానీ మహేష్ తో సాంగులో స్టెప్పులేసినప్పుడు మాత్రం కీర్తీలోనూ పక్కా కమర్షియల్ హీరోయిన్ లక్షణాలున్నాయని అందరూ అనుకున్నారు. రీసెంట్‌గా బేబీ జాన్ చేసినప్పుడు కీర్తీ ఈజ్ ద బెస్ట్ అని ఫిక్సయ్యారు. ఇప్పుడు అక్కా సీరీస్ ఫస్ట్ లుక్ చూసిన వారైతే ఫ్యూచర్‌లో కీర్తీ సురేష్ ఇంకెంత గ్లామరస్‌గా కనిపిస్తారోనని మాట్లాడుకుంటున్నారు. కెరీర్ స్టార్టింగ్‌లో నిండైన వస్త్రధారణతో కనిపించిన కీర్తీ, ఆఫ్టర్ మేరేజ్ మాత్రం పక్కా వెస్టర్న్ గర్ల్ గా మెప్పించడానికి ట్రై చేస్తున్నారు. అలాగని నటనకు స్కోప్ ఉన్న కేరక్టర్లకూ దూరం కావడం లేదు ఈ బ్యూటీ. ఇప్పటికైతే అన్నిటినీ బ్యాలన్స్ చేయడానికే ట్రై చేస్తున్నారు.




# గుడ్ న్యూస్ చెప్పిన మెగాకోడలు లావణ్య

మెగా మేనకోడలు లావణ్య త్రిపాఠి ప్రస్తుతం సినిమాలకు గ్యాప్ ఇచ్చిన విషయం తెలిసిందే. అందాల రాక్షసి సినిమాతో హీరోయిన్ గా పరిచయమైన లావణ్య తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. అలాగే నటన పరంగాను ఈ అమ్మడు మంచి మార్కులు కొట్టేసింది. అందాల రాక్షసి తర్వాత లావణ్యకు వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. 'దూసుకెళ్తా', 'భలే భలే మగాడివోయ్', 'సోగ్గాడే చిన్నినాయనా', 'శ్రీరస్తు శుభమస్తు' వంటి హిట్ చిత్రాల్లో నటించి చాలా ఫేమస్ అయ్యింది. కానీ ఈ సినిమాలు అంతగా హిట్ కాకపోవడంతో లావణ్యకు సరైన బ్రేక్ రాలేదు. కొన్నాళ్లుగా లావణ్య నుంచి సరైన మూవీ రాలేదు. 2023 నవంబర్ 1న మెగా హీరో వరుణ్ తేజ్ ను వివాహం చేసుకుంది లావణ్య.వరుణ్ తేజ్, లావణ్య కలిసి రెండు సినిమాల్లో నటించారు. మిస్టర్ , అంతరిక్షం సినిమాల్లో వరుణ్, లావణ్య కలిసి నటించారు. కాగా మిస్టర్ సినిమా షూటింగ్ సమయంలో వరుణ్, లావణ్య మధ్య పరిచయం ఏర్పడి ఆతర్వాత అది ప్రేమగా మారింది. ఆతర్వాత ఈ ఇద్దరూ తమ ప్రేమను సీక్రెట్ గా ఉంచారు. ఎట్టకేలకు 2023లో పెళ్లిపీటలెక్కారు. పెళ్లి తర్వాత లావణ్య సినిమాలకు గ్యాప్ ఇచ్చింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా తన కొత్త సినిమాను అనౌన్స్ చేసింది. ప్రముఖ నిర్మాణ సంస్థ ఆనంది ఆర్ట్స్ సమర్పణలో.. సినిమా చేస్తుంది లావణ్య. లావణ్య హీరోగా మలయాళ నటుడు దేవ్ మోమన్ ప్రధాన పాత్రల్లో దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ పతాకాల సంయుక్త నిర్మాణ సారథ్యంలో సినిమా తెరకెక్కుతుంది. ఈ సినిమాకు సతీలీలావతి అనే టైటిల్ ను ఖరారు చేశారు. తాజాగా 'సతీ లీలావతి' షూటింగ్ స్టార్ట్ అయినట్లు వెల్లడించింది లావణ్య. "సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది" అనే క్యాప్షన్ తో షూటింగ్ ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.



# అమ్మడి ఆస్తిపాస్తులు తెలిస్తే నోరెళ్లబెట్టాల్సిందే



సినిమా ఇండస్ట్రీలో ఈ అమ్మడు ఓ స్టార్ హీరోయిన్.. అవకాశాలు వరుసగా వస్తున్నా కూడా అదృష్టం మాత్రం లేక సతమతం అవుతుంది ఈ చిన్నది. ఒకానొక సమయంలో వరుస హిట్స్ తో రాణించింది.. కానీ ఇప్పుడు హిట్స్ లేక కష్టపడుతుంది. అయినా కూడా ఈ ముద్దుగుమ్మకు క్రేజ్ ఎక్కడ తగ్గలేదు. ఒకొక్క సినిమాకు ఏకంగా నాలుగు కోట్ల రెమ్యునరేషన్ అందుకుంటుంది. అంతే కాదు ఈ అమ్మడి నెట్ వర్త్ కూడా భారీగానే ఉంది.. ఆమె ఆస్తిపాస్తులు కూడా కోట్లల్లో ఉన్నాయి. తెలుగులోనే కాదు తమిళ్ హిందీ భాషల్లోనూ సినిమాలు చేస్తూ రాణిస్తుంది. ఆమె నటించిన లేటెస్ట్ మూవీలో రొమాంటిక్ సీన్స్ లో రెచ్చిపోయినటించింది. కానీ ఆ సినిమా కూడా నిరాశపరిచింది. టాలీవుడ్ బుట్టబొమ్మ పూజా హెగ్డే. ఈ అమ్మడు తెలుగులో వరుసగా సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. తెలుగులో దాదాపు అందరూ హీరోలు సరసన నటించి మెప్పించింది. ఈ మధ్య పూజా హెగ్డే నటించిన సినిమాలు ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోలేకపోతున్నాయి. ఈ బ్యూటీ చేసిన సినిమాలు వరుసగా ఫ్లాప్ అవుతూ వచ్చాయి.పూజా హెగ్డే నటించిన సినిమాలు ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయాయి. తెలుగు రాధేశ్యామ్, తమిళ్ లో బీస్ట్, హిందీలో సల్మాన్ ఖాన్ తో చేసిన ఇలా వరుసగా ఫ్లాప్ అయ్యాయి. ఆతర్వాత మహేష్ బాబు తో గుంటూరు కారం సినిమాలో ఛాన్స్ వచ్చినా ఆ మూవీ నుంచి తప్పుకుంది. అలాగే పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా నుంచి కూడా తప్పుకుంది. ఇక కొంతకాలం గ్యాప్ ఇచ్చిన తర్వాత రీసెంట్ గా బాలీవుడ్ లో దేవ్ అనే సినిమా చేసింది. ఈ సినిమాలో రొమాంటిక్ సీన్స్ లో రెచ్చిపోయి నటించింది. కానీ ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. ఇప్పుడు దళపతి విజయ్ నటిస్తున్న సినిమాలో ఛాన్స్ అందుకుంది. అలాగే సూర్య హీరోగా నటిస్తున్న రెట్రో సినిమాలో నటిస్తుంది. ఈ బ్యూటీ ఒకొక్క సినిమా రూ. 4కోట్లు అందుకుంటుంది. అలాగే ఈ అమ్మడి నెట్ వర్త్ రూ. 50కోట్లు ఉంటుందని తెలుస్తుంది.



# ఆ విషయం నో కాంప్రమైజ్

## –పట్టు విడవను అంటున్న సాయి పల్లవి..

సాయి పల్లవి.. ఇది పేరు కాదు.. బ్రాండ్. మేల్ డామినేటెడ్ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకోవడం కాదు.. తన వల్లే సినిమాలు ఆడే స్థాయికి ఎదిగారు సాయి పల్లవి.కెరీర్ మొదట్నుంచీ తనదైన దారిలోనే వెళ్తున్నారు కానీ కమర్షియల్ సినిమాల కోసం తనను తాను మార్చుకోలేదు ఈ బ్యూటీ. ఇప్పటికీ పర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న పాత్రలే చేస్తున్నారు.ఫిదా నుంచి మొదలు పెడితే.. ఇప్పటి వరకు సాయి పల్లవి చేసిన సినిమాలన్నీ నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలే. మధ్యలో ఎంసిఏ మాత్రమే రొటీన్ కమర్షియల్ సినిమా. ఆ తర్వాత మళ్లీ అలాంటి పాత్రల జోలికే వెళ్లలేదు ఈ భామ.గతేడాది అమరన్‌లో శివకార్తికేయన్‌కు ధీటుగా నటించారు పల్లవి.. తాజాగా తండేల్‌లోనూ చైతూను డామినేట్ చేస్తున్నారు. తండేల్‌కు ఇంత క్రేజ్ రావడానికి చైతూతో పాటు సాయి పల్లవి కూడా మేజర్ రీజన్. అలాగే హిందీలో రామాయణ్ సినిమాలో సీతగా నటిస్తున్నారు ఈ భామ. 2026, 2027 దీపావళికి ఈ రెండు భాగాలు రానున్నాయి. అంటే మరో రెండు మూడేళ్ళ వరకు కూడా సాయి పల్లవిని రొటీన్ కమర్షియల్ సినిమాల్లో చూడటం కష్టమే. మొన్న సందీప్ వంగా కూడా తండేల్ వేడుకలో ఇదే చెప్పారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**